నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 7 సెప్టెంబరు 2024 పేజీలు 8

## వినాయకచవితి శుభాకాంక్షలు: శిద్ధా రాఘవరావు





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి ఆ విఘ్నేశ్వరుడు సుఖ, శాంతి, సాఫల్యాన్ని ప్రసాదించాలని, మీరు తలపెట్టిన ప్రతి కార్యం విజయవంతం కావాలని, శ్రమకు సరికొత్త ఫలితాలు రావాలని, అన్ని ఇబ్బందులు తొలగిపోవాలని కోరుకుంటూ వినాయకచవితి పండుగ సంతోషంగా జరుపుకోవాలని శిద్ధా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎలాంటి సమస్యలు రానివ్వకుండా చర్యలు

**పశువులకు దాణా కోసం తవుడు అందిస్తామని హామీ**

**గృహాలు నష్టపోయిన వారికి తక్షణమే పరిహారం**

**దెబ్బతిన్న మొక్కజొన్న, బొప్పాయి ఇతర పంటల పరిశీలన**

**లంక గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ జె.వెంకటమురళి**







రేపల్లె, మేజర్‌న్యూస్: మీకోసం కంటి మీద కునుకు లేకుండా రాత్రి పగలు ఇక్కడే ఉన్నా, మీకు ఎలాంటి సమస్యలు రానివ్వకుండా చర్యలు తీసుకుంటున్నానని కలెక్టర్ జె.వెంకటమురళి భరోసా ఇచ్చారు. భట్టిప్రోలు, రేపల్లె మండలాలలోని లంక గ్రామాలలో కలెక్టర్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. జిల్లా కలెక్టర్ వాహనం చూడగానే గ్రామస్తులు అక్కడకు చేరుకుని చేతులెత్తి దండాలు పెట్టారు. మీరు అందించిన సహాయం వెలకట్టలేనిదంటూ గ్రామస్తులు పొగడ్తలతో ముంచెత్తారు. ప్రకృతి వరదతో ముంచితే దేవుడిలా మాకు సహాయక చర్యలు అందించారని చేతులెత్తి మొక్కారు. వరద ముంపుతో నిరాశ్రయులైన మాకు కొండంత అండగా నిలిచి ఆహార పదార్థాలు, మినరల్ వాటర్ సమృద్ధిగా ఇచ్చి ఆదుకున్నారన్నారు. గతంలో ఎన్నో వరదలు చూశాము, అధికారులు సక్రమంగా స్పందించేవారు కాదు.. ఇప్పుడైతే అలాంటి పరిస్థితి కనిపించ లేదని గ్రామస్తులు పదేపదే చెప్పారు. ప్రస్తుతం అత్యంత వేగంగా సహాయం అందుతుందన్నారు. సేవకుల్లా యంత్రాంగమంతా మీకోసం పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. రేషన్ షాప్ వద్ద నిత్యావసర సరుకులను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఆధార్, రేషన్ కార్డులు వరదలో కొట్టుకుపోయాయని చింతమోటు గ్రామస్తులు కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ రేషన్ కార్డు లేని 20 కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఇవ్వాలని

మిగతా 3లో



## అదుపుతప్పి స్కూల్ బస్సు బోల్తా

**విద్యార్థులు సురక్షితం, ఊపిరిపీల్చుకున్న తల్లిదండ్రులు**



మద్దిపాడు, మేజర్‌న్యూస్: వెల్లంపల్లి గ్రామంలో స్కూల్ బస్ అదుపుతప్పి వాగులోకి బోల్తా పడింది. స్థానికుల కథన ప్రకారం... శుక్రవారం ఉదయం 8:30కు గుండ్లపల్లి భారత్ స్కూలుకు చెందిన బస్సు పిల్లల్ని ఎక్కించుకొని కొలచనకోట గ్రామం నుంచి గుండ్లాపల్లికి పోయే మార్గంలో వెల్లంపల్లి మలుపు దగ్గర అదుపుతప్పి వాగులోకి పడింది. బస్సులో ఉన్న 15 మంది పిల్లలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురై పెద్దగా అరుపులతో ఏడుస్తూ ఉండడంతో అక్కడకు చేరుకున్న స్థానికులు సురక్షితంగా బయటకు తీశారు. ఎవరికి ఇటువంటి గాయాలు, ఇబ్బందులు కలగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ శివరామయ్య డ్రైవర్, బస్సు వివరాలను పరిశీలించి నమోదు చేసుకున్నారు.

# వరద బాధితులను ఆదుకుందాం

**■ ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కోవడంలో చంద్రబాబు భేష్**

**■ వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరి**

**■ సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కరించిన వైనం**

**■ ఎమ్మెల్యే ఏలూరికి విరాళాలు అందించిన నేతలు**



పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ వరమని ప్రజలు కష్టాల్లో ఉంటే తన కష్టంగా భావించి వెన్నంటే ఉంటాడని, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడంలో చంద్రబాబుకు సాటిలేరని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం నాలుగో రోజు సైతం విజయవాడలో వరద పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు ఆహారం మంచినీళ్లు అందిస్తూ వారి కష్టాలు తెలుసుకుంటున్నారు. వరద నీటిని బయటకు పంపేలా కాలువల్లో పూడికలు తీయిస్తూ అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు వరద బాధితులకు విరాళాలను ఎమ్మెల్యే ఏలూరికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తనకున్న అపార అనుభవంతో పటిష్ట చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలవకుండా సీఎం కూడా కంటి మీద కునుకు లేకుండా నిత్యం ప్రజలతోనే ఉన్నారని పేర్కొన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు దొరకడం అందరి అదృష్టం అన్నారు. స్వయంగా వరద నీటిలో నడుస్తూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. అనేక తుపానులను ధీటుగా ఎదుర్కొన్న నేతగా చంద్రబాబుకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తూ వరదను సమర్థవంతంగా తిప్పికొట్టారన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దాతలు స్పందన



మిగతా 3లో

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి వినాయక చవితి శుభాకాంక్షలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు వినాయక చవితి పండుగను భక్తి సామరస్యాలతో, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలన్నారు. ప్రజలందరికీ సకల శుభాలు కలిగే విధంగా గణనాథుడు అన్నివేళలా దీవించాలని, ఏపని మొదలుపెట్టినా ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని, సుఖ సంతోషాలతో ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీస్ శాఖ సూచించిన నిబంధనలు కమిటీ వారు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ తెలిపారు. వినాయక మండపాల ఏర్పాట్లలో కమిటీ వారు నిబంధనలు తప్పకుండా ఆచరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వినాయక చవితి రోజు నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## వరద ముంపు ప్రాంతం లంకె వాని దిబ్బలో సహాయక చర్యల్లో తాండ్ర



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీ, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచనల మేరకు రేపల్లె మండలంలోని సముద్ర తీర ప్రాంతం అయిన లంకె వాని దిబ్బ గ్రామంలోని వరద బాధితులకు మాజీ సైనికులతో కలిసి నిత్యావసర సరుకులు అందిస్తున్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. సుదూర తీర ప్రాంతానికి కూడా వచ్చి సహాయం అందించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులకు లంకెవానిదిబ్బ గ్రామస్తులు గ్రామపెద్దలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లంకె వాని దిబ్బ మాజీ ఎంపీటీసీ రాజశేఖర్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ షేక్ కౌసర్, పంచాయతీ సెక్రటరీ రేఖ, విఆర్ఓ మస్తాన్ వలీ, రేపల్లె అసోసియేషన్ అధ్యక్షులు సుభానీబెగ్, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు, రుక్మధర రావు, షేక్ కరి ముల్లా, వెంకట కృష్ణా రెడ్డి, ఆడే కిషోర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి అందజేత



రేపల్లే మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ మండలం కైతేపల్లి గ్రామానికి చెందిన మేడికొండ వర్షిత అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి అనగాని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం 1,50,000 ఎల్ఓసి పత్రాన్ని మంజూరు చేయించారు. ఆ పత్రాన్ని శుక్రవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ బాధితురాలకు అందజేశారు ఈ కార్యక్రమంలో వడ్డీ వారి పాలెం సర్పంచ్ వడ్డీ లక్ష్మాజీ తెలుగుదేశం పార్టీ నాయకులు కొలసాని రాము,తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం విషయంలో ముందుచూపు అత్యంత అవసరం



రేపల్లే మేజర్‌న్యూస్: ఆరోగ్యం పాడైపోయాక డాక్టర్ల వద్దకు పరుగులు పెట్టే కన్నా ముందు జాగ్రత్త అత్యంత అవసరము అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ సంజీవని వైద్యశాల నిర్వాహకులు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు శుక్రవారం సంజీవిని వైద్యశాల ఆధ్వర్యంలో ఎల్ఐసి కార్యాలయంలో 68వ ఇన్సూరెన్స్ ఉత్సవాల్లో భాగంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం డాక్టర్ వసంతం మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం పట్ల, తన కుటుంబం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వారు తమ కుటుంబానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఆరోగ్యానికి సంబంధించి ఏ చిన్న రుగ్మత కుటుంబ సభ్యుల్లో ఎవరికి ఏర్పడినను దానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ముందు చూపుతో వ్యవహరించటం అత్యవసరమని సూచించారు. అందుకోసం ప్రతి వ్యక్తి క్రమం తప్పకుండా ప్రతి ఆరు నెలలకు తమ కుటుంబ సభ్యులందరికీ ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకుని ఏ విధమైన శారీరక రుగ్మతలు లేవని నిర్ధారించుకోవాలని తెలిపారు. ఈ విధమైన పద్ధతి అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో జరుగుతూ ఉందని అభివృద్ధి చెందుతున్న మన దేశాల లాంటి దేశాలలో ఇప్పటికీ కూడా ఆరోగ్యం పట్ల అశ్రద్ధ, అజాగ్రత్త ఎక్కువని చాలామంది ఆరోగ్యం విషమించిన తర్వాతే డాక్టర్ల దగ్గరికి పరిగెత్తుతున్నారని అంతకుముందు మెడికల్ షాపులకు వెళ్లి ఏవో ఏవో బిళ్ళలు మాత్రం వాడుకుంటున్నారని, ఇది సరైన విధానం కాదని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని ప్రత్యేకించి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టాఫ్ కొరకు ఏజెంట్లు కొరకు బ్రాంచ్ మేనేజర్ జి. ఉమామహేశ్వర రావు ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కే ఎన్ డి వి ప్రసాద్ క్యాంపు ఏర్పాట్లు పరిశీలించారు. ప్రముఖ ఎల్ఐసి రేపల్లె బ్రాంచ్ ఏజెంట్ అయిన పరుచూరి నాగభూషణం ఈ హెల్త్ క్యాంపు కన్వీనర్ గా వ్యవహరించారు. ఏవో కె వి కోటేశ్వరరావు ఏర్పాట్లు చేపట్టారు.

ఈ క్యాంపులో షుగర్ వ్యాధికి ముందస్తు పరీక్షలు, బీపీ పరీక్షలు, కండ్లకు సంబంధించిన రుగ్మతల గురించిన పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో డాక్టర్ల బృందం డాక్టర్ మనోహర్, డాక్టర్ అసిఫుల్లా సాధిక్, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ సాయి కృష్ణ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ కార్యనిర్వహక కమిటీ సభ్యులు సయ్యద్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ





బాపట్ల మేజర్‌న్యూస్: నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి జిల్లా ఎస్పీ గ్రీవెన్స్-డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు.పోలీస్ సిబ్బంది విన్నవించుకున్నా సమస్యలను ఎస్పీ కూలంకషంగా విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకై పాటుపడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించడానికి గ్రీవెన్స్-డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తాంమన్నారు. పోలీస్ సిబ్బంది వారి శాఖాపరమైన సమస్యలను పరిష్కరించుకొనేందుకు పోలీస్ గ్రీవెన్స్-డే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## క్విస్ కళాశాలలో వినాయక చవితి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని వెంగముక్కపాలెంలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో వినాయక చవితిని పురస్కరించుకొని విద్యార్థులకు వినాయక ప్రతిమల రూపకల్పన, ముగ్గుల పోటీలు నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొని వారి నైపుణ్యాలను ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి హనుమంతరావు మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం కోసం అందరూ మట్టితో తయారు చేసిన విగ్రహాలను వాడమని కృత్రిమ రంగులకు దూరంగా ఉంటూ భక్తితో విఘ్నేశ్వరుని పూజ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంకా కళాశాల చైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ చక్రవర్తి , వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రీ దేవి, డీన్స్, డైరెక్టర్స్, ఇంజనీరింగ్ కళాశాల విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులతో కలసి కళాశాల ఆవరణలో ప్రతిష్టించిన మట్టితో తయారుచేసిన పది అడుగుల వినాయక విగ్రహానికి పూజ చేసి ప్రసాదం పంచారు. అనంతరం పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

## వరద బాధితులకు సిపిఐ రూ.60వేలు విరాళం సేకరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు సిపిఐ ఒంగోలు నగర సమితి ద్వారా రూ.60 వేల విరాళం భారత కమ్యూనిస్టు పార్టీరాష్ట్ర పిలుపు మేరకు విజయవాడ ముంపు, వరద బాధితులకు సహాయార్థం ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు 60 వేల రూపాయలు విరాళాలు సేకరించి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వరద బాధితుల సహాయనిధికి అందజేయడం జరుగుతుందని సిపిఐ ఒంగోలు నగర సమితి కార్యదర్శి పివిఆర్ చౌదరి తెలిపారు, శుక్రవారం మల్లయ్య లింగం భవనంలో పత్రికా విలేకరుల సమావేశం ద్వారా తెలియజేశారు. ఈ నిధి సేకరణలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, ఇన్సాఫ్ నాయకులు ఎంఏ సలార్, సీనియర్ నాయకులు యు. ప్రకాష్‌రావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే. అంజయ్య, నాగేశ్వరరావు, పివి కృష్ణారావు, పాటికొండ సిద్దయ్య, రామినేని శివ నాగేశ్వరావు, ఎస్‌డి సర్దార్, బూదూరి హరికృష్ణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోషకాహారంతో రక్తహీనత నివారణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్:మండలం పేరలి గ్రామంలో పేరలి-4 అంగన్వాడీ కేంద్రంలో బాలారంభ శిశు పరిరక్షణ దినం, పోషకాహర మానోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకుకూరలు ,కూరగాయలు, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే సంపూర్ణ కిట్ గురించి వివరించారు. పోషణ విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చునని సూపర్వైజర్ నాగమల్లేశ్వరి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధమ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ఎన్ సుభాని, ఉపాధ్యాయులు ఎన్.సుప్రియ, అంగన్వాడీ కార్య కర్తలు ఎం. బుజ్జిమ్మ, సి హెచ్ జయశ్రీ, లలితకుమారి, పి. వెంకటేశ్వరి, వి. లావణ్య,జి ఎం ఎస్ కె బి.హేమశ్రీ తల్లులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆహార, వాటర్ ప్యాకెట్లు తరలింపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం దాతల సహకారంతో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలతో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆహార పాకెట్స్, వాటర్ బాటిల్స్, క్యాండిల్స్, అగ్గిపెట్టెలను శుక్రవారం విజయవాడకు పంపడం జరిగింది. సుమారు లక్ష ఆహార పాకెట్స్‌ను పంపడం జరిగింది. విజయవాడ నగరంలో సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రకాశం జిల్లాకు చెందిన రెవెన్యూ, ఇతర శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఆహారపాకెట్స్‌ను విజయవాడలో వరద బాధితులకు పంపిణీ చేయడం జరుగుతుంది.



## కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పూసల శ్రీనివాసులను శుక్రవారం టిడిపి నాయకులు మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ పూసల శ్రీనివాసులకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన నగర పంచాయతీ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో టిడిపి మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుదుస్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, షేక్ బుజ్జిగా, బొడ్డు సుబ్బయ్య, రమేష్, వీరిశెట్టి సురేష్ తదితరులు ఉన్నారు.

## వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామం నందు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నాయకులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరణ చేపట్టారు. కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు బుడమేరు, మున్నేరు వరదలతో కృష్ణమ్మ జలప్రళయం సృష్టించింది. విజయవాడలోని పరిసర ప్రాంతాలన్నీ జలప్రళయంనకి నీట మునిగి ఎంతోమంది ప్రజలు నిరాశ్రయులుగా మిగిలి తిండికి మరియు నాన అవస్థలు పడుతున్నారు. ఆటువంటి వరద బాధితులుకి ఉప్పుగుండూరు గ్రామంలోని నాయకులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముందుకు వచ్చి విరాళాలు సేకరించి సహాయం రూపంలో వారికి అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనగాల శ్రీను, పెండ్యాల కోటేశ్వరరావు, పెండ్యాల శ్రీనివాసరావు, తెలగతోటి జాన్సన్, వెంకటేశ్వర్లు, మసిముక్కు భాస్కరరావు, కుతం సెల్వం, పిన్నక శ్రీకాంత్, పెండ్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరొక లారీ

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆగి ఉన్న లారీని మరొక లారీ ఢీ కొట్టింది. ఈ ఘటన గురువారం రాత్రి 11 గంటలకు జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... గుంటూరు నుంచి ఒంగోలు వైపు వెళ్ళు మార్గంలో గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్ వద్ద అంజలి గ్రానైట్స్ ఫ్యాక్టరీ ముందు ఆగి ఉన్న లారీని వెనుక నుంచి తప్పించ పోయి ఈ ఘటనలో వెనుక నుండి ఢీ కొట్టిన లారీ డ్రైవర్ కాలు విరిగిపోయింది. ఆగి ఉన్న లారీ మాచర్లకు చెందిందని డ్రైవర్ ఎస్‌కె కాసిం చెప్పారు. గాయపడిన వ్యక్తి మాటలాడలేని స్థితిలో ఉన్నందున అతని వివరాలు తెలియలేదు.





## ఎలాంటి సమస్యలు రానివ్వకుండా చర్యలు



**మొదటి పేజీ తరువాయి** తహసిల్దార్‌ను ఆదేశించారు. ఐదెకరా లలో జామ తోట వేశానని, ఈ క్రాప్‌లో నమోదు కాలేదని కౌలు రైతు చెప్ప డంతో తక్షణమే నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. పశువులకు దాణా లేక ఇబ్బందులు పడుతున్నామని పశుపోషకులు వివరించారు. బాపట్ల జిల్లాలో 90 రైస్ మిల్లులు ఉండగా వారితో మాట్లాడి 20 టన్నుల పశువుల దాణా కింద తవుడు అందిస్తామని చెప్పారు. అది కాకుండా సంగం డెయిరీ నుంచి ఒక్కొక్కరికి 25 కేజీలు చొప్పున పశువుల దాణా వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. గృహాలు నష్టపోయిన వారికి తక్షణమే పరిహారం అందిస్తామని చెప్పారు. గృహం పూర్తిగా నష్టపోతే రూ.1,25,000లు పరిహారం వస్తుందన్నారు. పెదలంకలో 427 కుటుంబాలు ఉండగా, 1276 మంది ప్రజలు జీవనం సాగిస్తున్నారని నష్టపోయిన కుటుంబాలకు సహాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. మీ అందరికీ నాణ్యమైన భోజనం, తాగునీరు, అల్పాహారం, కేకులు, బిస్కెట్లు వచ్చాయా అంటూ ఆరా తీశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతోనే యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. నది ఒడ్డున పూర్తిగా దెబ్బతిన్న వల్లభనేని నాంచారమ్మ నాగేశ్వరరావు గృహాన్ని పరిశీలించారు. ఆ కుటుంబానికి తక్షణమే నివేశ స్థలం కేటాయించాలని తహసిల్దార్‌ను ఆదేశించారు. దెబ్బతిన్న మొక్కజొన్న, బొప్పాయి తదితర పంటలను ఆయన పరిశీలించారు. పల్లెపాలెంలో పూర్తిగా నేలకొరిగిన సుబ్బారావు సుజాత గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో హేలా షారోన్, గృహ నిర్మాణ శాఖ పిడి ప్రసాద్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ హనుమంతరావు, తదితరులు ఉన్నారు.

यूनियन बैंक Union Bank of India
आंध्रा Andhra
DISTRICT COLLECTOR RELIEF FUND BAPATLA
QR918712655902-2548@unionbankofindia
BHIM UPI

## వరద బాధితులకు విరాళాలు అందించండి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: వరద బాధితులను ఆదుకోవడానికి ఎవరైనా విరాళాలు అందజేయవచ్చని జిల్లా కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. డిస్ట్రిక్ట్ కలెక్టర్ రిలీఫ్ ఫండ్ బాపట్ల పేరుతో ప్రారంభిం చామన్నారు. యూనియన్ బ్యాంక్ ఖాతా నెంబర్: 0037120 10002548కు తమ విరాళాలు పంపవచ్చని కోరారు. యూనియన్ బ్యాంక్ ఖాతా క్యూఆర్ కోడ్ ద్వారానైనా తమ విరాళాలు రిలీఫ్ ఫండ్‌కు అందించవచ్చని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు ఎవరైనా సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

## ఉదయాన్నే యాలకుల నీళ్లు తాగితే షుగర్ కంట్రోల్

యాలకులలోని పోషక గుణాలు శరీరంలోని చెడు కొవ్వును పోగొట్టడంలో సహాయపడతాయి. ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ వంటి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో యాలకులు ప్రభావవంతంగా ఉంటాయి. పొత్తికడుపు వంటి శరీర భాగాలలో కొవ్వు పేరుకుపోకుండా యాలకులు సహాయపడుతుంది. శరీరంలో అధిక కొవ్వు చేరడం అనేది జీవక్రియను అడ్డుకునే, గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచే వాటిలో ఒకటి. ఏలకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. మంచి జీర్ణక్రియ మెటబాలిజం, బరువు తగ్గడానికి దారితీస్తుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. గ్లూకోజ్ కొవ్వుగా నిల్వ చేయబడే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కాబట్టి డయాబెటిక్ పేషెంట్లు కూడా రోజూ యాలకుల నీటిని తాగవచ్చు. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉండే యాలకుల కూడా నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. కాబట్టి భోజనం చేసిన తర్వాత యాలకుల నీటిని తాగడం వల్ల నోటి దుర్వాసన పోతుంది. రోజూ యాలకుల నీటిని తాగడం వల్ల జలుబు, గొంతు నొప్పి నుండి బయటపడవచ్చు. రోజూ ఒక గ్లాసు యాలకుల నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. యాలకుల విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. యాలకుల నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడటమే కాకుండా, కడుపునొప్పి నుండి ఉపశమనం పొందడంతోపాటు శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. యాలకులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తాయి. యాలకులతో మరిగించిన నీటిని తాగటం వల్ల శరీరంలో రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. యాలకులకు డిప్రెషన్‌తో పోరాడే ప్రత్యేక సామర్థ్యం ఉంది.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



పొదిలి, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం విజయవాడ లోని శ్రీనగర్ కాలనీ, సత్యనారాయణపురంలో ఒక కుటుంబం సింగ్‌నగర్‌లో వారి నివాసం పూర్తిగా మునిగి పోయింది. దీంతో అక్కడ తాత్కాలికంగా నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి పొదిలి మానవత స్వచ్ఛంధ సేవ సంస్థ తరుపున 250 కిట్స్ పంచడం జరిగింది. దీంతో విజయవాడ వరద బాధితుల కోసం ఆపన్నహస్తం అందించిన మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: గర్భిణీలు, బాలింతలు, పిల్లలు రక్త హీనతకు గురి కాకుండా ఉండుటకు పోషకారాలు మొలకలు, ఐరన్ మాత్రలు, ప్రోటీన్స్‌తో కూడిన ఆహారపదార్థాలు తీసుకోవాలని సూపర్‌వైజర్ అనురాధ కోరారు. పోషకాహారమాసోత్సవాల సందర్భంగా శనివారం చెరుకుంపాలెం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అట పాటలతో కూడిన విద్యా ఉండాలని కోరారు. కేంద్రాలలో సరఫరా చేసే పోషక ఆహారంను తీసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనురాధ, కార్యకర్తలు సుజాత, ప్రతిభ, బీబీజాన్ సరళ, ఏరియా తల్లులు, ఏఎన్ఎం రత్నకుమారి, ఆశా తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకుందాం

**మొదటి పేజీ తరువాయి** అనూహ్యమని కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛందంగా అనేకమంది తమ దాతృత్వం చాటుకున్నారని పేర్కొన్నారు.

### బాధితులకు అండగా ఏలూరి

విజయవాడలోని ముంపు వరద బాధితులకు ఎమ్మెల్యే ఏలూరి అండగా నిలిచారు. గత ఐదు రోజులుగా విజయవాడలోని సీతారనగర్, విద్యాధర పురం, తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ అధికారులు అప్రమత్తం చేస్తూ వరద ఉధృతిని తగ్గించేలా చర్యలు చేపట్టారు. ప్రజలకు స్వయంగా సుమారు లక్ష మందికి ఆహారం వాటర్ బాటిల్స్ అందించారు. అలాగే పాలు బ్రెడ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి పిలుపుమేరకు ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో సుమారు 50 వేల మందికి ఆహారం అందజేశారు. పర్చూరు నియోజకవర్గానికి చెందిన అనేక మంది నేతలు పాలు బ్రెడ్లు వరద బాధితులకు అందజేశారు. అనేక మంది దాతలు విరాళాలు అందించారు.

### తెదేపా నేతల ఆధ్వర్యంలో విరాళాలు

పూనూరు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.2,04,000లు, అనంతవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రూ.1,35,000లు, ఇంకొల్లు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రూ.2,61,000లు, ఇంకొల్లుకు చెందిన బోడావుల మురళీకృష్ణ రూ.50 వేలు అందజేశారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజలకు శుక్రవారం వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి ఆటంకాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని, వినాయకుడి కృపతో అందరి జీవితాలు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలు పొందాలని, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు.



## నెమలిగుండ్ల రంగస్వామి దర్శనం నిలిపివేత

రాచర్ల, మేజర్‌న్యూస్: నల్లమల అటవీ ప్రాంతంలో వర్షాలు అధికముగా కురుస్తున్నందున, శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి దేవస్థానం వద్దగల నెమలిగుండం వద్ద నీటి ఉధృతి అధికంగా యున్నది. పోలీస్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి రాచర్ల ఎస్సై, ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి తురిమెళ్ళ డిప్యూటీ రేంజర్, రెవెన్యూ డిపార్ట్మెంటుకు సంబంధించి వీఆర్ఓ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి, జూనియర్ అసిస్టెంట్, అర్చక స్వాములు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన పిదప నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని భక్తుల భద్రత దృష్ట్యా శనివారం నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి దర్శనం నిలిపి వేయుటకు నిర్ణయించారు. భక్తులు సదరు విషయాన్ని గమనించి శ్రీ స్వామి వారి దర్శనమునకు వచ్చు భక్తులు వాయిదా వేసుకోనవలసినదిగా రాచర్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి.కోటేశ్వరరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.రమేష్ తెలిపారు.

## వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ




పాదిలి , మేజర్ న్యూస్ : విజయవాడ వరద బాధితుల సహాయ నిమిత్తం శుక్రవారం స్థానిక ఎస్ వి కె పి విద్యాసంస్థల ప్రిన్సిపల్ పి .నాగేశ్వరరావు ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. రామకోటయ్య ,అధ్యాపకులు జీ .రమేష్ బాబు ,కంప్యూటర్ లెక్చరర్ కృష్ణంరాజు , కె వాసు వరలక్ష్మి , ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలో విరాళాలు సేకరించారు. విరాళంగా వచ్చిన నగదును వరద బాధితులకు తమ వంతు సహాయార్థంగా పంపించడం జరుగు తుందన్నారు.



## విజయవాడ వరద ప్రాంత సహాయక చర్యలలో ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: వరద ముంపుతో వరదల్లో చిక్కుకున్న విజయవాడ నగరంలోని 43వ డివిజన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, గణేష్ కుమార్ క్షేత్రస్థాయిలో 4వ రోజు వరద పరిస్థితిని పర్యవేక్షించారు. వరద ప్రభావిత ప్రాంతంలో ప్రజలకు బట్టలు, సరుకులు, కూరగాయలు, పాలు, నీళ్లు, టిఫిన్, బిస్కట్స్‌లను స్వయంగా ఎరిక్షన్ బాబు, గణేష్ కుమార్ ప్రజలకు అందించారు. అనంతరం విస్తృతంగా పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకులు వితరణ

బాపట్ల, మేజర్ న్యూస్: బాపట్ల ప్రాంతం నుండి కూడా ఇంత పెద్ద ఎత్తున మాజీ సైనికులు వరద బాధితులకు షుమారు యాభై వేల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం హర్షనీయమని అభినందించారు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ. కలెక్టర్ వెంకట మురళీ తో ఫోన్ లో మాట్లాడిన అనంతరం, బాపట్ల జిల్లా కొల్లూరు ప్రాంతంలోని వరద బాధితులకు నిత్యావసర సరుకులు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సూచనల మేరకు పంపిణీ చేయుటకు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తో పాటు మాజీ సైనికులు బయలు దేరారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం శత్రు దేశాలతో పోరాడటమే కాకుండా ఈ విధమైన అంతర్గత విపత్తులు సంభవించినప్పుడు సైతం భారతీయులకు అండగా ఎల్లప్పుడూ మాజీ సైనికులు అండగా ఉంటాం అనే దానికి నిదర్శనమే శుక్రవారం నాడు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బాపట్ల జిల్లా లోని ప్రతి మాజీ సైనికుడికి ఎంపీటీసీ తాండ్ర ధన్యవాదాలు తెలియజేశారు. నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ (రేపల్లె అసోసియేషన్ ప్రెసిడెంట్) షుభానీ బెగ్, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, రుక్మధర రావు, షేక్ కరిముల్లా, పసుపులేటి ప్రసాద్ , డి వెంకటేశ్వర్లు, రాయిపూడి శ్రీనివాసరావు,నరసింహారావు, పి.ఎస్.ఎన్. ప్రసాద్, వెంకట కృష్ణా రెడ్డి, ఆడే కిషోర్ మొదలగు వారు పాల్గొన్నారు.





## దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన డిఎస్పీ లక్ష్మినారాయణ



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో స్వయంభుగా వెలసిన శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవార్లను దర్శి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డి.ఎస్.పి లక్ష్మీనారాయణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ఎస్సై శివ బసవరాజ్‌లకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో డీఎస్పీ లక్ష్మీనారాయణ మొక్కలు నాటారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఇక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అనంతరం దేశవ్యాప్తంగా శనివారం జరగనున్న వినాయక చవితి శుభాకాంక్షలు డివిజన్ ప్రజలందరికీ తెలిపారు. త్రిపురాంతకం మండల పరిధిలోని గ్రామాల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. మీరు వెంట సిఐఎస్ఎల్‌తో పాటు ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మట్టి విగ్రహాలు పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

- గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మట్టి విగ్రహాలను పెట్టి పర్యావరణం కాపాడాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన బొమ్మలు వలన పర్యావరణానికి హాని కలుగుతుందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ప్రజలందరు అత్యంత భక్తితో చేసుకో బోతున్న వినాయక చవితి వేడుకలలో మట్టి విగ్రహాలను చేసుకొని పర్యావరణం కాపాడాలని కోరారు. వినాయక మండపాలు వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను కోరారు. ప్రజలందరికీ గొట్టిపాటి లక్ష్మి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్, క్షయ, సుఖవ్యాధులు, డ్రగ్స్, పచ్చబొట్లు తదితర వ్యాధులపై ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ ప్రోగ్రామ్ శుక్రవారం జరిగింది. లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుతూ హెచ్.ఐ.వి, సుఖ వ్యాధులు నివారణకు అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలు, సమాచారంతో ప్రమాదకరమైన ప్రవర్తనలు, చెడు వ్యసనాలకు లోనై తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నా విషయాల గురించి వివరించారు. మత్తు మందులు గంజాయి, బెట్టింగ్స్, పచ్చబొట్లు తదితర చెడు అలవాట్లు,సుఖ వ్యాధుల బారిన పడి జీవితాలు నాశ నం చేసుకుంటున్నారని తెలిపారు.ఉపాధ్యాయులు ఆదిశేషయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అని అంటించుకునే వ్యాధి అని ప్రతి విద్యార్థి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.




## జాతీయస్థాయి జూనియర్ పురుషుల హాకీ పోటీలకు లింగయ్య ఎంపిక

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: హాకీ ఇండియా ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో ఈ నెల 9వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగు 14వ జాతీయ స్థాయి జూనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే హాకీ ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు మైనంపాడు హాకీ క్లబ్ క్రీడాకారుడు పెరుగు లింగయ్య ఎంపికయ్యారని పిఈటి తిరుమలశెట్టి రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పట్ల ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఏ.సుందరరామిరెడ్డి, హాకీ క్లబ్ మైనంపాడు అధ్యక్షులు గొడుగు కాలేశా, ఉప్పుటూరి మారుతి, ఆకుల బ్రహ్మయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీకృష్ణ గోశాలకు గోవులు తరలింపు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అక్రమ తరలింపులో గిద్దలూరులో పట్టుబడిన గోవులు మార్కెట్ యార్డ్‌లో వసతి కల్పించడం జరిగింది. తరలింపులో ముఖ్య అతిథులుగా గిద్దలూరు అర్బన్ సిఐ కె.సురేష్, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ పాల్గొనడం జరిగింది. కోర్టు అనుమతితో గిద్దలూరు పోలీస్ డిపార్ట్మెంట్ సహకారంతో నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల బిజనవేముల గ్రామం శ్రీ కృష్ణ గోశాలకు తరలించడం జరిగింది.

## 1274 పొగాకు బేళ్ళకు విక్రయాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట పరిధిలో గల ఒంగోలు ఒకటవ పొగాకు వేలం కేంద్రంలో శనివారం జరిగిన వేలంలో 1274 పొగాకు బేళ్ళకు విక్రయాలు జరిగినవి. నేలటూరు క్లస్టర్ పరిధిలో1366 పొగాకు బేళ్లను వేలానికి అనుమతించారు. వీటిలో వివిధ కారణాలచే 92 పొగాకు బేళ్లు తిరస్కరింపబడినవి.



## గుంటూరు ఐజి త్రిపాఠిని కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్టి త్రిపాఠిని గుంటూరులోని ఐజీ కార్యాలయంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐజికి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది

### - గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన శానిటేషన్ - ద్విచక్ర వాహనంపై ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. భట్టిప్రోలు మండలంలోని లంక గ్రామాలు ఓలేరు పల్లెపాలెం,దోనేపూడి, తోకలవానిపాలెం,తురకపాలెం, కృష్ణనగర్ గ్రామాలలో శుక్రవారం శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ద్విచక్ర వాహనంపై పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి వరద ఎప్పుడు చూడలేదన్నారు.లంక గ్రామాల్లో ప్రజలు ఒక విలయాన్ని చూశారన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం జరిగిన తరువాత ఇలాంటి వరద ఎప్పుడు చూడలేదు మా వేమూరు నియోజకవర్గం లోని కొల్లూరు,భట్టిప్రోలు మండలాల్లో లంక గ్రామాల్ని ముంచెత్తాయి,మూడు రోజులుగా లంక గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలోనే ఉండిపోయారని, ఇప్పుడిప్పుడే వరద తగ్గుతున్న నేపథ్యంలో సహాయక చర్యలు ముమ్మరం చేశామన్నారు. వరద రాకముందే ముందు జాగ్రత్త చర్యగా అధికారులు అందరినీ అప్రమత్తం చేసాం వరద సమయంలో కూడా ప్రజలకు ఆహారం,త్రాగునీరు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని, వరద తగ్గడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు,శానిటేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా గ్రామాల్లో శుభ్రపరిచే దిశగా చర్యలు తీసుకున్నామని ఆనందబాబు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన నాయకులు,కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు.

#### ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విజయవాడ వరదల్లో ప్రజలకు అండగా నిలబడ్డారని,వరదల్లో ఉండి సహాయక చర్యలు అందించారన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని అదే దిశగా ముందుకి వెళ్తామన్నారు. పశుసమర్ధక శాఖను అప్రమత్తం చేసి పశువులకి ఇబ్బంది కలగకుండా మందులు,పశు దాణా అందజేస్తున్నామన్నారు.వరద సమయంలో ప్రజలకు భోజనం, త్రాగునీరు అందించామని,ఇప్పుడు వరద తగ్గటంతో నిత్యవసర వస్తువులు తో పాటు రేషన్ అందిస్తున్నామన్నారు. రైతులు పూర్తిగా పంటలను నష్టపోయారు,వరద నీరు తగ్గగానే రైతులు ఎవరెవరు ఏ పంటలు వేశారో చూసిపంటలు కూడా ఎన్యూమరేషన్ చేసి పంటలకు నష్టపరిహారం అందిస్తామన్నారు. ప్రజలంతా ధైర్యంగా ఉండాలన్నారు.ప్రజలకు అండగా ప్రజలతోనే ప్రభుత్వం ఉంటుందన్నారు.ఆనందబాబు వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన పార్టీ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.







## పేస్ ఎన్ఆర్‌లో వినాయక చవితి వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఎన్ఆర్ ఒలంపియాడ్ స్కూల్ నందు గణేష్ చతుర్థి వేడుకలు ముందస్తుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన వినాయక జననం దృశ్యరూపకం చూపరులను మంత్రముగ్ధులను చేసింది. పాఠశాల చైర్మన్ దంపతులు నాగేశ్వరరావు, కళ్యాణి, ప్రిన్సిపల్ శైలజ మేడం విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్యంగా భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవకుండా చూడడమే తమ లక్ష్యమని వివరించారు. ఒంగోలు నగర ప్రజలందరికీ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడంతో కార్యక్రమం ముగిసింది.

## మండల ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

### - ముత్యాల భారతినారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని మండల ప్రజలకు అదేవిధంగా అయ్యలూరివారిపల్లె పంచాయతీ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండలంలోని అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఆదిదేవుడు మహాగణపతి ఆశీస్సులు అందించి పాడిపంటలతో సకల సంపదలు కలిగి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గణేశుని ఆశీస్సులు కలిగి ఉండాలని విఘ్నాలన్నీ తొలగిపోయి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. అదేవిధంగా మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో గణేష్ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపి ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ముత్యాల భారతినారాయణరెడ్డి తెలిపారు.



## కనకదుర్గమ్మకి జడ్పిటిసి గుంటక ప్రత్యేక పూజలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి శుక్రవారం ఉదయం బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారి ప్రసాదం అందించి ఆశీర్వదించారు. జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు విజయవాడ ప్రజలపై ఉండాలని విజయవాడ ప్రజలను వరదలనుండి కాపాడి చల్లగా చూడాలని అమ్మవారికి మొక్కున్నట్లు తెలిపారు. ఆయన వెంట కొండ నాగార్జున రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### - పువ్వాడి, కోటపాటి, ఏలూరి



పామూరు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగ పర్వదినం సందర్భంగా ప్రజలకు తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లి విరిసేలా ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలంతా ఐక్యమత్యం ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం అనేక విఘ్నాలు అధికమిస్తూ సుభిక్షంగా ఉందని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వివరించారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబుతో కావూరి గోపి

మార్టూరు, మేజర్‌న్యూస్: విజయవాడ కలెక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాలలో సేవలందించిన తెలుగు యువత నాయకులు కావూరి గోపినీ అభినందించి, ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యమంత్రి పలకరించడంతో భావోద్వేగానికి లోనయ్యానని, నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని గోపి తెలిపారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు :దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగ పర్వదినం సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని, ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రుల అనంతరం వాటిని చెరువులు, కుంటలు, నదుల్లో పూజాపత్రితో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలవనరుల్లో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## వరద బాధితులకు అక్షర కళాశాల విద్యార్థులు విరాళాల సేకరణ



పామూరు, మేజర్‌న్యూస్: వరద బీభత్సంతో అతలాకుతలం అయిన విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు శ్రీ అక్షర జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం విరాళాలు సేకరించారు. శ్రీ అక్షర జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు పిలుపుమేరకు కళాశాల విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందంగా పట్టణంలో తిరిగి విరాళాలు సేకరించారు. గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గోస్ట్ రామారావు వరద బాధితుల సహాయానికి విద్యార్థులకు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పలువురు కోరుతున్నారు.



## దోమకాటు వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: వరుసగా కురుస్తున్న వర్షాలతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ఇక్కడ, అక్కడ అనే తేడా లేకుండా సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, చలి జ్వరాలు పంజా విసురుతున్నాయి. దీంతో చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.యగ్నిక్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల అపార్ట్మెంట్ పరిసర ప్రాంతాలలో దోమల అభివృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ మరియు ఆ బెట్ ఆయిల్ ను వేయడం జరిగినది. ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ యగ్నిక్. ప్రజలకు వివరిస్తూ వాతావరణం మార్పు వలన అంటూ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్నది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచిచల్లార్చిన నీటిని త్రాగవలెను.వాటికి కారణమైన దోమలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టామన్నారు. వ్యాధులు పంజా విసురుతుండడంతో ఆయా ప్రాంతాలపై ప్రత్యేక ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.యన్ పి.సూర్య కుమారి, సబ్ యూనిట్ అధికారి సి.హెచ్ రమేష్ బాబు, యం.యల్.హెచ్.పి యన్.సౌజన్య, హెల్త్ అసిస్టెంట్ ఏ.భరత్ భూషణ్, ఏ.ఎన్.ఎం. కే.నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు, వై.రాణి, పి.రాణమ్మ. కె.పి.బాలనాగమ్మ, కె.ప్రవీణ్యలు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక ప్రతిమలు పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల కొట్లబజారులోని ఓగేటి శ్రీనివాస శాస్త్రి సౌజన్యంతో వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి చీరాల ఒకటవ పట్టణ సిఐ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణా పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలవాడకాన్ని అరికట్టి మట్టి విగ్రహాలను పూజించలని ఆయన తెలిపారు. సుమారు ఐదు వందల మందికి మట్టి వినాయక ప్రతిమలను అందజేశారని తెలిపారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు నిర్వాహకుల పూర్తి వివరాలు పోలీసు వారికి తెలియజేయాలన్నారు. మండపాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తులు ఏర్పాటు చేశామన్నారు.ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాబట్టి నిర్వాహకులు వివరాలు తెలియచేసి సహకరించాలని సిఐ శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మహా గణపతి యూత్ విశ్వనాథ శాస్త్రి, సిద్ధునాథ శాస్త్రి, సాయి, యశ్వంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు 'ఈ స్మార్ట్' మీటర్లు

అద్దంకి, మేజర్ న్యూస్: విద్యుత్తు సంస్కరణల్లో భాగంగా 'ఈ స్మార్టు' మీటర్లు వచ్చేశాయి. తొలివిడతలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలకు వీటిని బిగించనున్నారు. అద్దంకి వ్యవసాయ కార్యాలయానికి, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శుక్రవారం వీటిని బిగించారు. ఈ సందర్భంగా అద్దంకి విద్యుత్తు డీఈ ఎన్. మస్తాన్ రావు మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో 1261 విద్యుత్తు సర్వీసులకు ఈ తరహా మీటర్లు బిగించనున్నట్లు చెప్పారు. వీటిని ఏర్పాటు చేయడం ద్వారా సిబ్బంది కుదింపు, నూరుశాతం బిల్లుల వసూలు, వినియోగానికి సంబందించిన సమాచారం కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని ఈఈ తెలిపారు.

## డిప్యూటీ డిఎంహెచ్ఓను కలసిన బిజెపి నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్స్ పరిశీలనకు వచ్చిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పద్మావతిని గిద్దలూరు అర్బన్ హెల్త్ సెంటర్ నంద్యాల రోడ్‌లో గల గవర్నమెంట్ హాస్పిటల్ నందు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. వారికి హాస్పిటల్స్‌లో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ఉన్నందు వలన మందుల కొరత లేకుండా చూడాలన్నారు. డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలియచేయడం జరిగింది. స్థానిక ఎన్డీఏ కూటమి ఎంఎల్ఏ అశోక్ రెడ్డి ఈ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యులు వీర చక్రం, గిద్దలూరు పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, పట్టణ బిజెవైఎం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ బిజెవైఎం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## రోటరీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



అద్దంకి , మేజర్ న్యూస్: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు సౌజన్యముతో స్థానిక గీతామందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగినది.15 మంది ఉపాధ్యాయులను నేషనల్ బిల్డర్ అవార్డు తో సత్కరించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అధ్యక్షత వహించిన ఈ సభలో ముఖ్య అతిధి గా హాజరైన ఆర్టీసి డిపో మేనేజర్ బెల్లం రాంమోహనరావు మాట్లాడుతూ థామస్ ఎడిసన్ విద్యుత్ బల్బ్ కనుక్కొని వెలుతురిస్తే, గురువు మనలోని అజ్ఞానతిమిరాల్ని తొలగించి విజ్ఞాన జ్యోతుల్ని వెలిగిస్తాడని పేర్కొన్నారు. అవార్డ్స్ కమిటీ ఛైర్మెన్ విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ రోటరీ సంస్థ గత 10 సంవత్సరాలనుండి అవార్డులిస్తున్నదని పేర్కొన్నారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ రోటరీ ప్రాముఖ్యతనిచ్చే ఏడు అంశాలలో ప్రముఖమైనది విద్యా రంగమని, దానిలో భాగంగా ఉపాధ్యాయులకు నేషనల్ బిల్డర్ అవార్డ్స్ ఇస్తున్నామని పేర్కొన్నారు.డాక్టర్ దేవపాలన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమస్త జాతి భవిష్యత్ దార్శనీకుడని పేర్కొన్నారు.పుట్టంరాజు శ్రీ రామచంద్రమూర్తి మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతిలో గురువుకి చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు.ఈ సభలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, పి ఎల్ వి నరసింహారావు, పసుపులేటి ఆంజనేయులు, అళహరి హరి ప్రసాద్, పువ్వాడ రామకోటేశ్వరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, ల్వో ప్రసాద్, బాచిన పూర్ణ చంద్రరావు, చెన్నుపల్లి నాగేశ్వరావు, కరి రామయ్య, కొల్లా భువనేశ్వరి, రఘు రామశర్మ, అన్నమనేని వెంకటరావు,తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు మందుల కిట్లు పంపిణీ



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మందుల షాపుల యాజమానుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ వరద బాధితుల కోసం అత్యవసర మందుల కిట్లను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మందుల షాప్ యాజమాన్యం మాట్లాడుతూ విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో ప్రకృతి విపత్తు వలన బాధితులైన ప్రజలకు సహాయం చెయ్యటం మనందరి బాధ్యత అని అన్నారు. వరదలు వలన జ్వారాలు, వాంతులు, విరేచనాలు, అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో చీరాల ప్రాంతంలోని మందుల షాపులు వారంతా కలిసి ఆరు రకాల మందులతో కూడిన వెయ్యి మెడికల్ కిట్లను తయారు చేశామన్నారు. ఈ కిట్లను డ్రగ్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి ధ్వారా విజయవాడ ముంపు ప్రాంతాలకు పంపిస్తున్నామన్నారు. ఇలా పంపిసున్నందుకు మా యాజమాన్యం అందరూ సంతోష పడుతున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చీరాల మందుల షాప్ యజమాన్యం పాల్గొన్నారు.

## నేత్రదానంపై అవగాహన ర్యాలీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.నాగమహేశ్వరి మాట్లాడుతూ నేత్రదానం కర్నియ దానం చేయటం ద్వారా ఇద్దరికీ కంటిచూపు ప్రసాదించవచ్చు. ఎవరైనా నేత్రదానం చేయవచ్చు. అదృష్టవశాత్తు పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స ద్వారా తిరిగి పొందవచ్చును అని తెలియజేశారు. డాక్టర్ వైద్య సంజీవ్ మాట్లాడుతూ నేత్రదానంపై ప్రజలలో అపోహలు తొలగించడానికి 50వ జాతీయ నేత్రదాన పక్షోత్సవ అవగాహన అవసరమన్నారు. మనిషి మరణించిన 6 గంటల్లోపు నేత్రాలను తీయవలసి ఉంటుంది అని అన్నారు. మీ దగ్గరి బంధువులను నేత్రదానం చేసేటట్లు ఒప్పించండి. అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.నాగమహేశ్వరి, డాక్టర్ టి.వైద్య సంజీవ్, డాక్టర్ లావణ్య, డాక్టర్ కళా సంధ్య, ఆప్తమాలిక్ అసిస్టెంట్ కవిత, హెడ్ నర్సు ఎలిజబెత్, ఆరోగ్య మిత్రలు, మందగిరి చంద్రశేఖర్, సంగటి మణికుమార్, స్టాపు నర్సులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

వేటపాలెం, మేజర్‌న్యూస్: పుట్టిన ప్రతి బిడ్డకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి తెలిపారు. పందలపల్లి వేటపాలెం సెక్టార్లలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు మాసాల వరకు ముర్రుపాలు అందించాలని అన్నారు. బిడ్డ ఎదుగుదలకు పౌష్టికాహారమే మరింత అవసరమని వివరించారు. బిడ్డ పెరిగే వరకు అన్ని రకాల విటమిన్లతో కూడిన ఆహారాన్ని తల్లి అందించి రోగాల బారిన పడకుండా చూడాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.



## పౌష్టికాహారాలపై అవగాహన సదస్సు

చీరాల, మేజర్‌న్యూస్: పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లులు ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని ఏ1 సెక్టార్ సూపర్వైజర్ తబిత అన్నారు. చీరాల సచివాలయ పరిధిలోని శాంతినగర్, శృంగార పేట అంగన్వాడి కేంద్రం నందు పౌష్టికాహారం మాసోత్సవ కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ1 సెక్టార్ సూపర్వైజర్ తబిత మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు రక్తహీనత బారిన పడకుండా అన్ని పోషకాహారాలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. అనంతరం పౌష్టికాహారాలపై ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లు ఎలిజిబెత్ రేఖ, సులోచన, సంధ్య, ఉమా, లత, అనిత పాల్గొన్నారు.



## బ్రూ సెల్లోసిస్ టీకాతో పెయ్యదూడలకు జీవితాంతం మేలు

అద్దంకి, మేజర్ న్యూస్: గేదెల్లో సంతానం కలగకుండా చేసే 'బ్రూసెల్లోసిస్' వ్యాధి నుంచి రక్షణ కల్పించేందుకు దూడ స్థాయిలోనే టీకాలు వేయించినట్లయితే తొంభై శాతం మేలు సమకూరుతుందని పశు సంవర్ధకశాఖ ఉపసంచాలకురాలు డాక్టర్ కె ప్రసూన అన్నారు. అద్దంకి పట్టణం ఏఎంసీ ఆవరణలోని వ్యవసాయశాఖ ప్రయోగశాల, రామాయపాలెం, తిమ్మాయపాలెంలో జరుగుతున్న టీకాలను ఆమె పర్యవేక్షించారు. ఒంగోలుకు చెందిన డాక్టర్ ఎస్. హరమ్యశ్రీ, సహాయ సంచాలకులు డాక్టర్‌ఎం.మోహనరావు, బొమ్మనంపాడు పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ తదితరులు ఆమె వెంట పర్యటించారు. అద్దంకి ఏఎంసీ ఆవరణలోని ప్రయోగశాల వద్ద విలేకరులతో మాట్లాడారు. 4 నుంచి 8 నెలల వయస్సు కలిగిన పడ్డదూడలకు బ్రూ సెల్లోసిస్ టీకాలు వేయించినట్లయితే పెద్దయ్యాక అవి ఈసుకుపోయే సమస్యనుంచి బయట పడతాయన్నారు. ఒక్కసారి టీకా వేయించుకుంటే జీవితంలో ఈ సమస్య వాటి దరిచేరదన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినట్లయితే ఆరునెలల చూడి కూడా పిండవిచ్ఛిన్నతి అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి పశువుల వద్ద సహాయక చర్యల్లో పాల్గొన్న వారికి కూడా ఈవ్యాధి సంక్రమించే..ప్రమాదం ఉందన్నారు. వీటన్నింటికీ పరిష్కారంగా లేగదూడలకు టీకాలు వేయించాలన్నారు. బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ఇలాంటి"ప్రయోగశాలలు సమర్ధంగా పని చేస్తున్నటు చెప్పారు. గాలికుంటు టీకాలను 80శాతం పూర్తిచేశామని, బ్రూనెల్లోసిస్ టీకా 90 శాతం పూర్తిచేసినట్లు వివరించారు. ఈనెల 9వ తేదీ వరకు మాత్రమే ఈటీకాలు అందిస్తున్నట్లు చెప్పారు.



## నీటి సంరక్షణపై అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమగ్రశిక్ష, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ తాగడం, వంట చేయడం, స్నానం చేయడం, కడగడం, వ్యవసాయం వంటి ప్రతి పనిలో నీరు అవసరం కాబట్టి నీరు భూమిపై అత్యంత ఆవశ్యకమైన వనరని తెలిపారు. మనం నీటిని పొదుపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నీరు కలుషితం చేయకూడదని తద్వారా ఇది భవిష్యత్తు తరాలకు కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. మొక్కలు నాటడం ప్రారంభించాలని, వర్షపు నీటి సంరక్షణను తప్పనిసరి చేయాలని,తద్వారా మనం కూడా వర్షం నుండి ప్రయోజనం పొందవచ్చునని అన్నారు. నీటి పొదుపుకు రోజువారీ తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాలలో మట్టి గణపతుల పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని ప్రతిఒక్కరు మట్టిగణపతులను పూజించాలని మండలంలోని ఆనికాళ్ళపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, అంగన్వాడీ కార్యకర్త షేక్ షహనాజ్ అన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో మట్టిగణపతులను తయారుచేసి విద్యార్థులకు గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించడం మంచిదని అంతేకాకుండా మట్టి గణపతుల వలన కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగలమని అదేవిధంగా ఖర్చుకూడా ఆదా అవుతుందని గ్రామాల్లో ప్రతిఒక్కరు మట్టి గణపతులు పూజించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి తయారు చేసిన మట్టిగణపతులను పలువురికి అందజేశారు. మట్టి గణపతులను అందంగా తయారు చేసి విద్యార్థులకు గ్రామస్థులకు అందించినందుకు పలువురు ఉపాధ్యాయుల, అంగన్వాడీ సిబ్బంది కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతి, షేక్ షహనాజ్, అలేఖ్య, సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండగ శుభాకాంక్షలు

**- మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబు రావు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియ జేశారు. వినాయక చవితి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మీరు తలపెట్టిన ప్రతి కార్యం ఆ గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్ధించాలని, ఆయన ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని గణనాధుణ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# మట్టి విగ్రహాలతోనే వినాయక పూజలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు మట్టి విగ్రహాలనే వినియోగించాలని వల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు గేరా నివేదిత పేర్కొన్నారు. మండలంలోని వల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ పర్యావరణం కాలుష్యం కాకుండా ఉండాలంటే వినాయక చవితి రోజున ప్రజలు భక్తులు, మట్టి విగ్రహాలను వినియోగించి వాటిని పూజించి నిమజ్జనం చేసినట్లయితే పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే వినాయక చవితి మండపాలలో విరివిగా ఉపయోగించాలని తెలిపారు. ఈ సందర్భంగా వల్లూరు చెరువు నుండి బంక మట్టిని తీసుకొచ్చి ఆ మట్టితో గణనాధుని విగ్రహాలు తయారుచేసి విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే 21 రకాల పత్రి వివరాలను తెలియజేసి వాటిని పూజలో వినియోగించవలసిందిగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందాడి రమణయ్య, ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, మహేశ్వర రావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ కనక నాగార్వమ్మకి పగడాల హారం సమర్పణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ రావూరిపేట శివారులో వేంచేసియున్న శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారికి బంగారంతో చేయించిన పగడాలహారం కీ.శే. పాటిపండ్ల నరసింహారావు (లేట్) వారి చిన్న మనమరాల, గుడ్లూరు మండలం చిన్న పావని గ్రామ వాస్తవ్యులు వేళ్ళ శ్రీనివాసులు నాయుడు దంపతులు కుమారులు, కోడళ్ళు వేళ్ళ వెంకట శివరామకృష్ణ ప్రసాద్ ధర్మపత్ని షీలా రాణి, వేళ్ళ రాకేష్ కుమార్ ధర్మపత్ని నవిత, మనవరాళ్లు ప్రశిధ వైష్ణవి, త్రినయిని, లక్ష్మీ అక్షర, వారి కుటుంబ సభ్యులు సహకారంతో శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారికి 'వినాయక చవితి' పండుగ సందర్భంగా శుక్రవారం సుమారు 40 వేల రూపాయలు విలువగల పగడాల హారం అమ్మవారికి మొక్కుబడిలో భాగంగా బహుకరించటం జరిగినది. కమిటీ సభ్యులు మాజీ చైర్మన్ అచింశెట్టి భానుమూర్తి, బండ్ల బాబుకు పగడాల హారము అందజేయడం జరిగింది. దాతలకు దేవస్థానము తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యారాసు అరుణ్ బాబు, దేవస్థానం సిబ్బంది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 14న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 14న కనిగిరి కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కె ఖాజావలి అన్నారు. స్థానిక పోలీస్టేషన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి, ఇంతవరకు పరిష్కారం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు.ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. దీనికోసం ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరూ తమ ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్‌కి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ టి.త్యాగరాజు, పోలీస్ హోమ్ గార్డ్ రమణయ్య, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామెల్ గెర్షోమ్, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు శ్రీఆదిత్య విద్యార్థులు విరాళాల సేకరణ



పామూరు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు సహాయం చేయడానికి శ్రీ ఆదిత్య విద్యాసంస్థల విద్యార్థులు, అధ్యాపకులు విరాళాలు సేకరించారు. శ్రీ ఆదిత్య విద్యా సంస్థల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో శ్రీ ఆదిత్య విద్యా సంస్థల అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి విరాళాలు సేకరించారు. ఈ విరాళాన్ని వరద బాధితులకు సహాయార్థం పంపించడం జరుగుతుందని మద్దుల శ్రీనివాసులు తెలిపారు.

## నూతన బోర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని టకారిపాలెంలో నూతన డీప్ బోర్ ను మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు దశలు వారీగా బోర్ పాయింట్ల ద్వారా వచ్చే నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, హుస్సేన్ పీరా, బుజ్జి, రిజ్వాన్, రమేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని బల్లిపల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషకాహార మాసోత్సవాలలో భాగంగా తల్లులు, గర్భిణీ స్త్రీలు, కిషోర్ బాలికలు, గ్రామస్తులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్.పార్వతి పోషకాహారంపై అవగాహన కల్పించారు. వివిధ రకాల పోషక పదార్థాలతోలోగోను ప్రదర్శించి వాటిలో ఉండే పోషకాలను గురించి తెలియజేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం, రాగి పిండి, బాలామృతం, పాలు, గుడ్లు, చిక్కిలు, బెల్లం, ఎండు ఖర్జూరాలను సక్రమంగా తీసుకోవడం వల్ల పిల్లల్లో, గర్భిణులు, బాలింతల్లో రక్తహీనతకు గురికాకుండా ఉండవచ్చునని తెలిపారు. చౌకగా లభించే తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, మొలకెత్తు విత్తనాలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధుల నుండి కాపాడుకోవచ్చునన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను ఆటపాటలతో బోధిస్తున్నారని తమ పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని కోరారు. గ్రామంలో పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.ప్రసాదు, షేక్ వైదేహి, శివకుమారి, కార్యకర్తలు షర్మిల, అరుణ, సలోమి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.









## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన తర్లుపాడు విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో విద్యాశాఖాధికారి సుజాత, విద్యాశాఖాధికారి(2) సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, కలుజువ్వలపాడు ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ మొదటిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గురువు గొప్పతనాన్ని తెలియజేశారు. జిల్లాస్థాయిలో ఉత్తమప్రధానోపాధ్యాయులు అవార్డు గ్రహిత మత్తోజు సుధాకర్ బాబు, ఉత్తమ ఉపాధ్యాయిని పులుకూరి రాహేళమ్మను తర్లుపాడు మండల స్థాయిలో అవార్డు గ్రహీతలను ఉపాధ్యాయిని హేమలతను సాలువాతో పూలమాలతో ఎంపీపీ, విద్యాశాకాదికారులు,ఉపధ్యాయులు కశెట్టి జగన్, షేక్ నజీర్, కృష్ణ వేణి, శ్రీను, కోటిమోహన్, గోసు శ్రీనివాసులు, ఆర్వీ నాసరయ్య, షేక్ మౌలాలి, బొప్పరాజు శ్రీనివాసులు, విజయ్ కుమార్, శ్రావణి, మండలంలోని ఉపాధ్యాయులు సత్కారించి అభినందనలు తెలిపారు.




# వినాయక చవితి పండగ శుభాకాంక్షలు

**– మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల –**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలను జిల్లా మంత్రి డాక్టర్ డోల బాలవీరాంజనేయస్వామి, ఒంగోలుపార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్, తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీలు తెలియజేశారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకో వాలని ఆకాంక్షించారు. తలపెట్టిన ప్రతి కార్యం ఆ గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్ధించాలని, విఘ్నాలు కలగకుండా కాపాడాలని ఆ వినాయకుడిని ప్రార్ధిస్తున్నట్లు ఆయన తెలిపారు. గణనాధుని ఆశీస్సు లు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటూ వినాయక చవితి పండగ సంతోషంగా జరుపుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# దాతలు ముందుకు రావాలి

**కార్పొరేటర్ చెన్నుపాటి, వారి మిత్ర బృందం సహకారం మరువలేనిది**

**వరద బాధితులకు వాటర్ బాటిల్స్, దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్స్ తరలింపు**

**జెండా ఊపి లారీని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయ వాడ వరద బాధితులకు ఆదుకు నేందుకు దాతలు ముందుకు రావాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఒంగోలు నగర కార్పొరేటర్ చెన్నుపాటి వేణు, వారి స్నేహితులు ఒంగోలు నుండి రెండు లక్షలు విలువ గల వాటర్ బాటిల్స్, బిస్కెట్ పాకెట్స్, దుప్పట్లులను లారీ తరలించారు. ముందుగా ఆ లారీని పార్టీ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ ఎత్తున సంభవి ంచిన వరదల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు తనకు ఎంతో బాధకు గురి చేశాయన్నారు. బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సాయంలో చెన్నుపాటి వేణు వారి మిత్రులు తనవంతు సహాయంగా భాగస్వామి అయ్యేందుకు ఈ సహాయం చేయడం మంచి శుభసూచకం అని తెలిపారు. ఇలాంటి విపత్తు సమ యంలో అందరూ ముందుకొచ్చి సహాయం చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి వేణు, పెళ్లప్రోలు బ్రహ్మా నందం, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, నాయకులు, మహిళా నాయకులు, టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.10లక్షలు చెక్కు మంత్రి గొట్టిపాటికి అందించిన ప్రముఖులు



బాపట్ల మేజర్‌న్యూస్: శర్వాణి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తో కలిసి ఈనెల 6వ తేదీన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను తాడేపల్లిలోని వారి గృహంలో కలిసి 10లక్షల రూపాయల చెక్కును వరద బాధితుల సహాయం కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయనిధికి అందించారు. ఈ సందర్భంగా జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు,అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు అహర్నిశలు కృషి చేస్తూ వరద బాధితులకు యుద్ధ ప్రాతి పదికన సహాయం అందించటం హర్షనీయమన్నారు. మానవతా దృక్పథంతో సినీరంగ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వరద బాధితు లను ఆదుకోవటం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు వేతనాన్ని ప్రకటించడం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 6 కోట్ల రూపాయలు అందించడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం వరద వలన వచ్చిన నష్టాన్ని అంచనా వేసి త్వరలో ఆర్థిక సహకారాన్ని అంది స్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## జిల్లా ప్రజలకు, పోలీసులకు వినాయక చవితి శుభాకాంక్షలు

**వినాయక నిమజ్జనంలో పోలీస్ నిబంధనలు పాటించాలి**

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శు భాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి ఆ విఘ్నేశ్వరుడు క్షేమం, ధైర్యం, ఆయురారోగ్యాలు, సకల సంపదలు ప్రసాదించాలని చేపట్టిన పనుల్లో ఎలాంటి విఘ్నాలు లేకుండా సజావుగా జరగాలని అభిలషించారు.

జిల్లాలో వినాయక చవితి పందిళ్లు/మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీ వారు, పోలీసు వారి సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని, ఎక్కడైనా ఏవైనా సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు లేదా డయల్ 112/100 ద్వారా సమాచారం ఇవ్వాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తలు పాటించండి : జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: దొంగతనం చేసిన ఫోన్ నుండి మీ డబ్బులని కొట్టేస్తూ సైబర్ నేర గాళ్ళు దొరక్కుండా ఉండటం కోసం సాధారణ ప్రజలను ఎలా ఇరికిస్తున్నారో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రజలకి వివరించారు. 'సిఎస్‌సి పాయింట్, మీసేవ, మనీ ట్రాన్స్ఫర్ షాప్ వద్దకి వెళ్లి, నా ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది, మా ఫ్రెండ్, బంధువు మీకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు పంపిస్తారు. నాకు డబ్బులు ఇవ్వండి అని మాయ మాటలు చెప్పి, దొంగతనం చేసిన ఫోన్ నుండి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ చేపిస్తారు. షాప్ వాళ్ళు కూడా కమిషన్ వస్తుందని వాళ్ళ ఐడి ప్రూఫ్ ఏమి తీసుకో కుండా డబ్బులు ఇస్తున్నారు. తరువాత డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి సైబర్ క్రైమ్‌లో కంప్లైంట్ చేయడంతో డబ్బులు పడ్డ అకౌంట్‌ని సైబర్ క్రైమ్ డిపార్టుమెంటు వాళ్ళు బ్లాక్ చేస్తున్నారు అని ఎస్పీ తెలిపారు. ఈ మధ్యకాలంలో ఏఐ టూల్స్‌ని ఉపయోగించి మీ వాయిస్‌ని క్లోన్ చేస్తున్నారు. క్లోన్ చేసిన వాయిస్ ఉపయోగించి, కొత్త నెంబర్ తో మీ బంధువులకి, మీ ఇంట్లో వాళ్ళకి ఫోన్ చేసి మీరు మాట్లాడినట్టే ఉండే వాయిస్‌తో, నా ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని, అర్జెంటుగా నేనుచెప్పిన నెంబర్‌కి డబ్బులు పంపు, ఆక్సిడెంట్ అయింది అర్జెంట్‌గా డబ్బులు పంపు అని అడుగుతున్నారు. చాలా మంది వెంటనే డబ్బులు పంపించి మోసపోతున్నారు. వీరిలో ఎక్కువగా తల్లిదండ్రులు, దగ్గరి బంధువులు మోసపోతున్నారు. అలా పంపిన డబ్బులని కూడా మీ సేవ సెంటర్, సిఎస్‌సి పాయింట్ వాళ్ళకే పంపించి, వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకొని, వాళ్ళని కూడా మోసం చేస్తున్నారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్ళు అని చెప్పి, వారి మొబైల్ నెంబర్ నుండి కాకుండా కొత్త నెంబర్ నుండి ఫోన్ చేసి డబ్బులు అడిగితే డబ్బులు పంపకండి , మీకు ఫోన్ చేసిన వ్యక్తికి తో క్లారిటీగా మాట్లాడి వాళ్ళ అసలు ఫోన్ నెంబర్‌కి కాల్ చేసి నిర్ధారించుకొని చేసుకున్న తరువాతే పంపండి, లేదా వీడియో కాల్ చేసి నిర్ధారించు కొని చేసుకొని పంపించండని సూచించారు. మీరు ఇలాంటి ఇబ్బందుల బాధితులైతే 1930ని సంప్రదించండి లేదా www.cybercrime.in లో ఫిర్యాదును నమోదు చేయాలని ఎస్పీ తెలిపారు.

**సూచనలు....**

1. బ్యాంకింగ్ సర్వీస్ ఉన్న పాయింట్స్ ఉండి ఆన్లైన్‌లో డబ్బులు తీసుకుంటూ, క్యాష్ ఇచ్చే వాళ్ళు షాప్ లో తప్పనిసరిగా సిసిటివి కెమెరాలు పెట్టుకోవాలి

2. డబ్బులు పంపే అకౌంట్ ఆధార్, పాన్ కార్డు తీసుకోని వెరిఫై చేసుకొని మాత్రమే డబ్బులు ఇవ్వాలి.

3. ఆన్లైన్ ద్వారా మీకు డబ్బు వచ్చే అకౌంట్లో వున్నా వివరాలు, డబ్బు కోసం మీ వద్దకు వచ్చిన వ్యక్తి సరి చూసుకొని నిర్ధారించుకున్న తర్వాతే డబ్బులు ఇవ్వాలి.

4. సైబర్ నేరగాళ్ళు బ్యాంకు ఏటిఎం సెంటర్ వద్ద ఉండి ఏటీఎం కార్డు పనిచేయడం లేదు, మీకు ఫోన్ పే చేస్తాను నాకు కొంచం డబ్బులు డ్రా చేసి ఇవ్వండి అని చెప్పి, కొట్టేసిన ఫోన్ నుండి మీ అకౌంట్‌కి డబ్బులు పంపి, మీ ద్వారా డబ్బులు డ్రా చేపించి ఈ క్రైమ్‌లో మిమ్మల్ని భాగస్వా ములుని చేస్తారు.

# పోలీస్ కుటుంబాలకు మట్టి గణనాథుని ప్రతిమల పంపిణీ







బాపట్ల మేజర్‌న్యూస్: పర్యావరణ హితం మట్టి గణనాథుని ప్రతిమలని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు.బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో శుక్రవారం జిల్లా ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు మట్టి గణనాధుని ప్రతిమలను అడిషనల్ ఎస్పీ అందించారు. అనంతరం వినాయక చవితి యొక్క విశిష్టత, మట్టి గణనాధుని ప్రతిమలను ఏర్పాటు చేసుకో వడం వల్ల పర్యావరణానికి కలిగే ప్రయోజనం గురించి పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యు లకు వివరించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మట్టి వినాయక ప్రతిమలను పోలీస్ సిబ్బందికి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి భావపూరి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సహకరించా రన్నారు. వినాయక చవితి నుండి పండుగలు ప్రారంభం అవుతాయన్నారు. వినాయకుడిని ఆదిదేవుడు అని అంటారు. ఏ పని నిర్వహించిన దానిలో విఘ్నతలు లేకుండా ఉండేందుకు వినా యకుడిని పూజిస్తారన్నారు. ప్రకృతిని ప్రేమిం చటం, గౌరవించటం, భవిష్యత్తు తరాలకు అందించటానికి సూచికగా ఈ పండుగ జరుపు కుంటారన్నారు.

ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో, ఆనంద ఉత్సవాలతో వినాయక చవితిని జరుపుకోవాలని ఆకాంక్షించారు. పర్యావరణ హితముగా వినాయక చవితి పండుగ జరుపు కునేందుకు పోలీస్ సిబ్బంది వారి కుటుంబాలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అడిషనల్ ఎస్పీ తో పాటు ఏ.ఆర్ డి.ఎస్.పి చంద్రమోహన్, అడ్మిన్ ఆర్.ఐ మౌలిద్దీన్, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో శరవేగంగా వరద నష్టపరిహార అంచనా



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం, సంగుపాలెం గ్రామ సచివాలయ పరిధిలో స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశంతో వరద నష్ట పరిహారం అంచనా క్షేత్రస్థాయిలో శరవేగంగా జరుగుతున్నది. ఈ సందర్భంగా పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానేట్ మాట్లాడుతూ ముందుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరద ప్రాంతాల్లోనే స్వయంగా పర్యటిస్తూ యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న సహాయక చర్యలకు వారికి హార్దిక అభినందనలు తెలియజేస్తూ, స్థానిక శాసనసభ్యులు, నియోజకవర్గ పరిధిలోనే కాక, విజయవాడలో వరద ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటూ కూడా నియోజకవర్గంలో వరద నష్ట అంచనాకు ఆదేశించినందుకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలుపుతూ, వరద నష్టం అంచనా త్వరగా పూర్తి చేయాలని,అర్హులైన రైతులందరికీ పార్టీలకతీతంగా వరద నష్టపరిహారం అందాలని సచివాలయ సిబ్బందిని కోరారు. రైతే రాజు అనే నినాదంతో మా ప్రభుత్వం రైతుల పక్షంగా, రైతుకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ అసిస్టెంట్ బ్రహ్మయ్య, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ బూచమ్మ, సెక్రటరీ రబ్బాని, సర్వేయర్ సురేష్, ఎంపీటీసీ చేన్నుబోయిన గంగయ్య గారు, గ్రామ సర్పంచ్ శివ కుమారి, గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, బూత్ ఇంచార్జి జయేంద్ర,పార్టీ నాయకులు వాసు, బుడ్డా నాగరాజు మరియు రైతులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంత రైతులకు పశువుల దాణ అందజేత



రేపల్లే మేజర్‌న్యూస్: వరద ప్రభావం వల్ల పశువులకు మేత ఇబ్బంది కలగకూడదని మనసున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశువులకు దాణ అందిస్తున్నారని రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వరదలకు దెబ్బతిన్న వరద ప్రభావిత ప్రాంతాలైన రేపల్లె మండలంలో పెను ముడి పల్లెపాలెం రావిఅనంతవరంలో పాడి పశువులు రైతులకు పశుసంవర్ధక శాఖ వారి ద్వారా టి.ఎం.ఆర్ దాణాను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా అనగానే మాట్లాడుతూ పాడి రైతులుకు 2 టన్నులు దాణా పంపిణీ చేయటం జరిగిందని అదేవిదంగా 150 పశువులకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి మందులు అందిచటం జరిగింది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, గ్రామ సర్పంచ్ దారం విజయ్, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్. ఎం. హనుమంతురావు, రేపల్లె సహాయ సంచాలకులు డాక్టర్. బెల్లంకొండ. నాంచారయ్య, రేపల్లె మండలం పశు వైద్యాధికారి డాక్టర్. ఏ. ప్రవీణ్ కుమార్ ,ఎల్.ఎస్.ఏ వెంకటేశ్వరావు, రత్నం, పశువైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఆనందబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్:తుఫాను ప్రభావంతో పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు తెలిపారు.శుక్రవారం లంక గ్రామాల పర్యటన పూర్తి చేసుకుని భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అద్దేపల్లి,భట్టిప్రోలు గ్రామాలలో ముంపునకు గురైన మాగాణి భూములను ఆయన పరిశీలించారు.అనంతరం భట్టిప్రోలు దళితవాడ సమీపంలో ఉన్న మురుగు కాలువను పరిశీలించారు.మండల వ్యవసాయశాఖ అధికారి జి.మీ రయ్య, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా తో డ్రైనేజీ విషయం అడిగి ఎమ్మెల్యేతెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ డ్రైన్ల ఆధునీకరణ పనులను చేపట్టేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని తెలిపారు.గూడవల్లి దగ్గర నుండి భట్టిప్రోలు వరకు ఉన్న కనగాల అప్ ల్యాండ్(అప్పయ్య తూము) మురుగు కాలువ లోని గుర్రపు డెక్క ఆకులు తొలగించేందుకు డ్రైనేజీ అధికారులతో చర్చిస్తానన్నారు. ఆదిలోనే వరి పైరుకు తీవ్ర నష్టం వాటిలిందని,త్వరలో అధికారులు నష్టాన్ని అంచనా వేసేందుకు ఎన్యూమరేషన్ చేపడుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు ఫోరంచేయూత



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వరదల వల్ల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు యొక్క పుస్తకాలు వరదల వల్ల తడిసి పాడైపోయిన కారణం చేత,వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో లంకగ్రామాల్లో పెసర్లంక, కిష్కిందపాలెం, తిప్పలకట్ట, జువ్వలపాలెం, పెదపాలెంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు, పేన్నులు, పెన్సిల్స్, జామెంట్రీ బాక్సులు, బిస్కెట్లు, పలకలు పంపిణీ చేయడం జరిగిందని సుమారుగా రూ.50వేలు విలువైన వస్తువులు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులందరూ యొక్క సహాయ సహకారాల వల్ల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, హరిప్రసాద్, సుభాని, ఎస్టేట్ బాబు, రామారావు, వెంకట సుబ్బారావు, జాకబ్, సురేష్, శేఖర్‌బాబు తదితరులున్నారు.

## పెద అంకమ్మతల్లికి పూజలు, అభిషేకాలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందయపాలెం గ్రామ కుంచాల వారి ఇలవేల్పు పెద అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం 16 రోజుల పండుగ మహోత్సవం గురుస్వామి దేవుడు శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కుంచాల వారి ఆడపడుచులు పసుపు కుంకుమలు, మేళతాళాలతో అమ్మవారి గుడి వద్దకు వచ్చి ,గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి పసుపు కుంకుమలు సమర్పించారు. అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు, ప్రాణప్రతిష్ఠలు, గణపతి, నాగేంద్రస్వామికి పూజలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. గ్రామాలలో కులదేవతలను పూజించడం వల్ల ప్రకృతి వైపరీత్యాలను అరికట్టి, తమ శక్తితో పాడి పంటలతో ప్రజలు సుఖసంతోషాలతో వెల్లవేళలా ఉండేలా అమ్మవారు కాపాడుతూ ఉంటారని గురుస్వామి శివారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కుంచాల శివ నాగిరెడ్డి,శ్రీనివాసరెడ్డి ,రత్నారెడ్డి,వెంకట రామిరెడ్డి, నాగబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గణపతి పూజ కార్యక్రమాల కరపత్రిక విడుదల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ సంపత్ గణపతి పరివార్ ఆధ్వర్యంలో బాపట్ల భావనారాయణ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో ది. 7/9/2024 శనివారం వినాయక చతుర్థి సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతాయని నిర్వాహకులు బాబూ నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ జరిగే కార్యక్రమాల నిర్వహణ కరపత్రాన్ని పూజలు నిర్వహించి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సం: లుగా శ్రీ సంపత్గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తుల యొక్క సామూహిక పూజా కార్యక్రమాలుతో ఘనంగా నిర్వహిస్తూ పూజా విధానాన్ని భక్తులకు నేర్పించి వారిచే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రతి రోజూ సాయంత్రం జరిగే సామూహిక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కటాక్షం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, బాబు రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి శివ నారాయణ, షేక్ కరిముల్లా, శ్రీనివాస రెడ్డి, నరసింహరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మట్టి గణపతిని పూజించి పర్యావరణంను పరిరక్షిస్తామని అనే నినాదంతో ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలతో వినాయకచవితి వేడుకలను జరుపుకోవాలని పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవాలని హై వెండ్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సాయి మహేంద్ర బాబు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. హైవెండ్ ప్రైమరీ అండ్ హైస్కూల్‌లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మట్టితో వినాయకుని ప్రతిమలను తయారుచేశారు. మట్టిగణపతినే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమాన్ని చైర్మన్ ఉదయచంద్రరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాయిమహేంద్ర డైరెక్టర్ చాందిని ఇంచార్జ్ లక్ష్మిప్రసన్న,ఉపాధ్యాయ బృందం ఘనంగా నిర్వహించారు.

## మట్టి వినాయకుడితో పూజలు చేద్దాం: ప్రిన్సిపాల్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. దీనిలో భాగంగా స్థానిక బాపట్ల మహిళా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. బాపట్ల రెడ్ క్రాస్ వారి సహకారంతో పర్యావరణ కాలుష్య రహిత మట్టి విగ్రహాలని పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలని వాడడం ద్వారా పర్యావరణాన్ని కలుషితం కాకుండా కాపాడుకోవచ్చు అన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఐ.హరిత మాట్లాడుతూ వినాయకుడు అమ్మవారు శరీరం శుభ్రం చేసుకున్న పసుపు ముద్ద నుంచి సృష్టించినట్టు పురాణాల్లో ఉంది. మట్టి అంటే పవిత్రం. మట్టితోనే ఘనపయ్యని తయారుచేసి పూజించాలని శాస్త్రం చెబుతోంది అన్నారు.

ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జాతీయ సేవా పథకం విభాగాధిపతులైన టువంటి కే. కృష్ణ కుమారి, జి.కళ్యాణి ఆధ్వర్యంలో జరిగింది.

## పౌష్టికాహార మాసోత్సవాలు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద గుడిపాడు అంగన్వాడి కేంద్రం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిణి ఆధ్వర్యంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల ఒకటి నుంచి 30వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పాలు గుడ్లు, బాలామృతం మొదలగునవి సకాలంలో తినడం వల్ల అన్ని పోషక విలువలు అందుతాయి అని తెలిపారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన పిల్లల మానసిక ఎదుగుదలతో పాటు వ్యాధినిర్వశక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరాజ్యలక్ష్మి దేవి, భారతి, ఆయాలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీటిసి చంద్రనీల భర్త అనారోగ్యంతో మృతి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని జరుగుమల్లిలో జడ్పీటిసి మాతాంగి చంద్రనీల అతని భర్త రిసార్ట్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పలువులు వైసిపి నాయకులు కార్యకర్తలతో పాటు కొండేపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త డాక్టర్ మాదాసి వెంకయ్య మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. వీరి వెంట వైసిపి నాయకులు డి.శంకర్ రెడ్డి, డి.అనిల్ కుమార్ రెడ్డి, పాలడుగు జగదీష్, పి.నాగేశ్వరావు పాల్గొని నివాళులర్పించారు.



## జనార్ధనం పురంలో పౌష్టిక ఆహార మహోత్సవాలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి సెక్టార్ పరిధిలో జనార్ధనం పురం గ్రామంలో పౌష్టిగా ఆహార మహోత్సవ కార్యక్రమం కామేపల్లి సెక్టార్ సూపర్వైజర్ ఎల్.విజయ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పౌష్టిక ఆహారం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే కోడిగుడ్లు పాలు బాలామృతం ఎండు ఖర్జూరం ఇలాంటివి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఎంతో బలమని ఈ సందర్భంగా తెలిపారు. గర్భిణీ స్త్రీలు కానప్పుడు ప్రసవించే సమయంలో జాగ్రత్తల గురించి అవగాహన కల్పించినట్లు సూపర్వైజర్ విజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనటంతో ముగ్గురు తీవ్ర గాయలు అయినా సంఘటన పోలవరం సమీపంలో బాబు మియా డైరీ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. దర్శి మండలంలోని చౌటపాలెంకు చెందిన ఆంజనేయులు పసుపుగల్లు చెందిన వెంకట రావు వ్యక్తి గత పనులపై అద్దంకి వెళ్తున్నారు. మూత్రవిసర్జనకు డయిరీ వద్ద ఆగగా తమ్మలూరుకు చెందిన వెంకటేశ్వర్లు ద్విచక్ర వాహనంతో బలంగా ఢీ కొట్టాడు. దీనితో ముగ్గురుకి తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనంలో క్షత గాత్రులను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## వీరిశెట్టి కళాశాల విద్యార్థుల విరాళాల సేకరణ






పొదిలి ,మేజర్ న్యూస్ : తుఫాన్ ప్రభావంతో అతలాకు తలమైన విజయవాడ వరద బాధితుల ను ఆదుకు నేందుకు శుక్రవారం మేము సైతం అంటూ స్థానిక శ్రీ వీరిశెట్టి కళాశాల కరస్పాం డెంట్ మద్దుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలోని మార్కాపురం అడ్డరోడ్డు నుండి చిన్న బస్టాండ్ వరకు విరాళాలు సేకరించారు. తమ కళాశాల విద్యార్థులు సేకరించిన విరాళాలను విజయవాడ వరద బాధితుల సహాయం కోసం అందించడం జరుగుతుందని వీరిశెట్టి కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు తెలిపారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: గర్భవతులు, బాలింతలు మెరుగైన పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్య సంరక్షణ కలుగునని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు. సంతనూతలపాడు మండలం మద్దులూరు పంచాయతీ పరిధిలోని మాచవరం గ్రామంలో శుక్రవారం జరిగిన పౌష్టికాహార మాసోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. గర్భవతులు బాలింతలు ఆరోగ్యం ఎడల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూపర్వైజర్ పద్మ వారికి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు డి.అంజలి, ఎస్.అనురాధ, కే.మాధవి, బి.సౌజన్య, గర్భవతులు, బాలింతలు, తల్లులు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిలపై ఉక్కుపాదం మోపిన సీఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమన



పొదిలి, మేజర్ న్యూస్ : పట్టణంలోని లాడ్జిలపై సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమనలు ఉక్కు పాదం మోపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పట్నంలో లాడ్జిలు నిర్వహిస్తున్న యజమానులు, మేనేజర్ లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.లాడ్జిలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే తాటతీస్తామని హెచ్చరించారు. అలాగే లాడ్జిల్లో వ్యభిచారం, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి లాడ్జిలో విధిగా సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని సూచించారు.లాడ్జికి వచ్చేవారి వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్ బుక్ లో నమోదు చేసుకోవాలని ఆదేశించారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా లాడ్జిలకు వస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలన్నారు. లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నిబంధనలకు లోబడి లాడ్జింగ్ లను నడుపుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా లాడ్జింగ్ లను నడిపితే పోలీస్ శాఖ తన పని తాను చేసుకుంటుందని హెచ్చరించారు.

## పట్టణంలో విస్తృతంగా ఫాగింగ్ కార్యక్రమం



పొదిలి, మేజర్ న్యూస్ : నగర పంచాయతీ పరిధిలో దోమల నివారణకై కమీషనర్ పూసల శ్రీనివాసరావు, శానిటరి ఇన్స్ పెక్టర్ మారుతీ రావుల స్వీయ పరిరక్షణలో కార్మికుల ద్వారా ఫాగింగ్ చేయించారు. ఇటీవల కురుస్తున్నవర్షాలను దృష్టిలో ఉంచుకొని కాలువలో పూడికలు తీయించడంతోపాటు, దోమలు ఉత్పత్తి కాకుండా ఎబెట్ ద్రావణాన్ని పిచికారి చేయడంతో పాటు, బ్లీచింగ్ పౌడర్ ను చలిస్తున్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు చేపట్టిన కమిషనర్ పూసల శ్రీనివాసులు, సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావులకు నగర పంచాయతీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరావుకు ఘన సత్కారం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్తా 105వ జయంతి వారోత్సవాల్లో భాగంగా విలేకరుల దినోత్సవంలో భాగంగా సంతనూతలపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు శిఘాకొల్లి శ్రీనివాస రావును, వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ మట్టా పోలిశెట్టి, వాసవి క్లబ్ సెక్రటరీ చలువాది రాము, గౌరవ అధ్యక్షులు పాదర్తి గిరి, ఆర్యవైశ్య నాయకులు వేమా అంకం శెట్టి, పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి, నలుగురు అరెస్ట్

### - ఎస్ఐ ప్రేమ్ కుమార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం మండలంలోని డిజిపేట గ్రామశివారులో పేకాటశిబిరంపై దాడిచేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు యస్ఐ బి.ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా నిందితుల నుండి 3,523 రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసునమోదు చేసినట్లు యస్ఐ తెలిపారు.చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని యస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.





## త్వరితగతిన సర్కిల్ కార్యాలయం ప్రారంభం

### అక్టోబర్ నెలలో ఎస్పీ చేతుల మీదగా ప్రారంభం చేయించేందుకు సన్నాహాలు

పొదిలి, మేజర్ న్యూస్ : పురాతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ఆధునికరించి సర్కిల్ కార్యాలయంగా ఏర్పాటు చేసినందుకు గతంలో సీఐగా పనిచేసిన కె.వి రాఘవేంద్రరావు శ్రీకారం చుట్టారు. అయితే 80 శాతం పనులు పూర్తి చేసి సిఐ రాఘవేంద్ర బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన టి వెంకటేశ్వర్లు సర్కిల్ కార్యాలయ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టారు. నిత్యం అక్కడ పనిచేసే కార్మికులతో మమేకమై సర్కిల్ కార్యాలయం పూర్తి చేసేందుకు సీఐ టి వెంకటేశ్వర్లు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఇట్టి పరిస్థితుల్లో అక్టోబర్ నెలలో జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## వినాయక చవితి పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో చేరుకోవాలి

మర్రిపూడి, మేజర్ న్యూస్ : ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై టి విజయ్ కుమార్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను మండలంలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. వినాయక మండపాలు ఉంచిన ప్రదేశాల్లో కమిటీ సభ్యులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చూసుకోవాలని కోరారు. వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై టీ విజయ్ కుమార్ హెచ్చరించారు.



## పేస్‌లో 'ఇంటర్వ్యూ స్కిల్స్'పై అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన 'ఇంటర్వ్యూ స్కిల్స్ పిచ్ టు ఫర్‌ఫెక్షన్' కార్యక్రమంలో బిటెక్ 4వ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షేక్ మస్తాన్ వలి, సోప్రాస్టరియా కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డా.యం.శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, ఇసిఇ విభాగాధిపతి డా.యం.అప్పారావు, డీన్ అకడమిక్స్ హెడ్, డీన్ ఆర్ అండ్ డిహెడ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా ఏపీఐఐసీ మాజీ చైర్మన్ ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంటక రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.



## నేత్రదాన ప్రతిజ్ఞ పత్రం అందజేసిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పాదిలికొండపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదాన ప్రతిజ్ఞ పత్రమును ఆరోగ్య శాఖ సిబ్బంది బిజ్జం సుదర్శన్ రెడ్డికి శుక్రవారం అందజేశారు. నేత్రదాన దాత పిచ్చయ్య మాట్లాడుతూ నేత్రదానం చేసిన వ్యక్తి మరణించిన 6 గంటల్లోపు నేత్రాలను తీయవలసి ఉంటుందన్నారు. మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా మనిషి చనిపోయిన అతని కళ్ళు మరొకరికి కంటిచూపును ఇవ్వగలవనే తృప్తి ఉంటుం దన్నారు. అందువల్ల ఎక్కువమంది నేత్రదాన ప్రతిజ్ఞ పత్రములను ఆరోగ్యశాఖ సిబ్బందికి రాసి ఇవ్వగలరని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు యం.రామసుబ్బారెడ్డి, ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

అద్దంకి, మేజర్ న్యూస్: వినాయక చవితి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ, అద్దంకి ఆధ్వర్యంలో, రొటేరియన్ కాకాని రాధాకృష్ణమూర్తి సౌజన్యంతో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు 200, అలాగే రోటరీ ఆఫీస్ వద్ద ప్రజలకు 300 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేస్తున్నామని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, అళహరి హరిప్రసాద్, కొల్లా భువనేశ్వరి, పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, పసుపులేటి ఆంజనేయులు, కొల్లిపర నాగయ్య, గురుశేఖర్, ఏ జి పి రమేష్ బాబు, శాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**- మాజీ మంత్రి డా.ఆదిమూలపు సురేష్ బాబు**



కొండెపి, మేజర్‌న్యూస్: పార్వతి పరమేశ్వరులు కుమారుడు విఘ్నేశ్వరుడు పుట్టినరోజును వినాయక చవితి పండుగ జరుపుకోవడం ఆంధ్రరాష్ట్రంలో ఆనవాయితీగా వస్తున్న సందర్భంగా జిల్లా నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు వైసిపి కొండెపి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకచవితి పర్వదినం పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆయన కోరారు.

## దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి సి.టి.జి యంత్రం అందిస్తా : డాక్టర్ లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ సమయంలో శిశువుల జీవితాన్ని కాపాడేందుకు సి.టి.జి యంత్రాన్ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తన సొంత నిధులతో సమకూర్చేందుకు ముందుకు వచ్చారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రి లో వైరల్ జరాలు కాన్పులకు అవసరమైన వసతులపై ఆమె స్వయంగా పరిశీలించి డెలివరీ సమయంలో శిశువుల ప్రాణాలు రక్షించే సి.టి.జి మిషన్‌ను ఆమె సొంత ఖర్చుతో సమకూరుస్తానని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సి.టి.జి మెషిన్‌ను కొనుగోలు చేసినట్లు త్వరలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్‌కి అందజేయడం జరుగుతుందని డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా కాలే నరసింహారావు అవార్డు తీసుకున్న సందర్భంగా శుక్రవారం ప్రధానోపాధ్యా యులు వివి రామాంజనేయులు ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సభకి ముఖ్య అతిథిగా ఎంపీడీవోవసంతరావు నాయక్ హాజరై ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు మాట్లాడుతూ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా చేరినప్పటి నుండి పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పాఠశాల మౌలిక సదుపాయాలు సమకూర్చటంలో ఎంతో సహకరించారని ఆయన అభినందించారు. విద్యార్థులలో రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొనేటట్లు చేసి పాఠశాలను క్రీడారంగంలో జిల్లా స్థాయిలో ఎక్సలెన్స్ స్కూల్ అవార్డు గెలుపొందుటకు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 3 వ సచివాలయాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయంలో పదిమంది సిబ్బంది విధులు నిర్వహించవలసి ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే విధులకు హాజరు కావడం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తనిఖీలో వెలుగు చూసింది. సచివాలయ సిబ్బంది విధులకు గైర్హాజర్ కావడం పట్ల మున్సిపల్ చైర్మన్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వం సచివాలయాలను ఏర్పాటు చేసి, అందులో సిబ్బందిని నియమిస్తే ప్రజల సమస్యలు గాలికి వదిలేసి ఇలా చెప్పా పెట్టకుండా విధులకు డుమ్మా కొట్టడం ఏమిటని మున్సిపల్ చైర్మన్ ప్రశ్నించారు. సచివాలయంలో ఇద్దరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు మిగతావారు ఏమయ్యారని మున్సిపల్ చైర్మన్ ప్రశ్నించడంతో అక్కడ ఉన్న ఇద్దరు సిబ్బంది కూడా నీళ్లు నమిలారు. వెంటనే మున్సిపల్ మేనేజర్‌కు ఫోన్ చేసిన మున్సిపల్ చైర్మన్ సచివాలయం ఉద్యోగులు విధులకు వచ్చి హాజరు వేసి ఇష్టారాజ్యంగా వెళ్లిపోయిన విషయాన్ని తెలిపారు. సచివాలయం ఉద్యోగుల తీరుపై జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు శుక్రవారం తెలిపారు. భాద్రపద శుక్లపక్ష చవితి రోజున పార్వతీ పరమేశ్వ రుల తనయుడు గణనాధుని అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు విజయవంతంగా జరుగుతాయని, వినాయకుడిని ముందుగా పూజించితే ఎటువంటి ఆటంకాలు ఉండవని పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకుని సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.

## మండల ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు







సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలందరూ వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మహాగణపతి ఉత్సవాలను ప్రశాంతంగా సంతోషంగా జరుపు కోవాలని కోరుకుంటూ మండల ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి. మాలకొండయ్య ఒకప్రకటనలో తెలిపారు. గణనాధుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో పాడిపంటలు కలిగి ఉండాలని వినాయకచవితి పండుగ ఉత్సవాలు విజయవంతంగా జరుపుకోవాలని అంతేకాకుండా వినాయక మండపాలవద్ద ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ మండల ప్రజలకు టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులకు, ఉద్యోగ వర్గాలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు.



## కొలలపూడిలో పారిశుద్ధ్య పనులు ప్రారంభం

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే కొలలపూడిలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్, కార్యదర్శి లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా గ్రామాల్లో ఎటువంటి వ్యాధుల ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ప్రొక్లైన్ ద్వారా, కూలీల ద్వారా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తులు కూడా ఇళ్లలో చెత్తను చెత్త సైకిల్‌లో వేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు వీధి లైట్లు మాడిపోయాయని, త్వరలో వీధి లైట్లు కూడా ఏర్పాటు చేసి, బ్లీచింగ్ కూడా చల్లుతామని తెలిపారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**- సీఐ భీమా నాయక్**



పామూరు, మేజర్‌న్యూస్: వ్యాపార సము దాయాలు నిర్వహించే ప్రతి బంగారు షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ ఎం.భీమా నాయక్ పేర్కొన్నారు. శు క్రవారం పట్టణంలోని సీఐ కార్యాలయంలో బంగారు దుకాణ వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎం.భీమా నాయక్ మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రతి బంగారు షాప్ బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏమైనా అనుకోని సంఘటనలు షాప్ ల ఎదుట జరిగితే అందులో రికార్డు అవుతాయన్నారు. షాపుల ముందు వాహనాలు నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గోస్ట్ రామారావు, యాదాల వెంకట సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలం ప్రజలకు ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మీరు తలపెట్టిన ప్రతి కార్యం ఆ గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్ధించాలని విఘ్నాలు కలగకుండా కాపాడాలని ఆ వినాయకుని ప్రార్థిస్తున్నట్లు ఆయన ఆశిస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకుంటూ వినాయక చవితి పండగ సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితకాల సాధన అవార్డుకు ఎంపికైన 'పుట్టంరాజు'



అద్దంకి, మేజర్ న్యూస్: అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు సర్వేపల్లిరాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని విద్యారంగంలో విశేష కృషిచేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు పురస్కారాలు అందిస్తున్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత కాల సాధన అవార్డు-2024కు ఎంపిక చేసిన వారిలో అద్దంకికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఉన్నారు.ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఈ నెల 8వ తేదీన ఉదయం 11:00 జరుగనుంది.ఈ అవార్డుకు ఎంపికై నంది పురస్కారం అందుకుంటున్న విశ్రాంత పాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తిని రోటరీ సంస్థ మరియు సాహితీమిత్రమండలి బాధ్యులు చప్పిడివీరయ్య, మలాది శ్రీనివాస రావు, చుండూరి మురళీసుధాకరరావు, డా.యు.దేవపాలన, డి.వి.యం. సత్యనారాయణ, కూరపాటి రామకోటేశ్వరరావు ,వారణాసి రఘురామశర్మ ,పి యల్ వి .నరసింహారావు, జాగర్లమూడి శివకుమారి, అళహరి హరిప్రసాదు, చిన్నిమురళీకృష్ణ, అన్నంగి సుబ్బారావు,డా .టి.వెంకటరావు తదితరులు అభినందించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్నంపల్లె ఎలిమెంటరీ స్కూల్ టీచర్ డి.అరుణకు ఆకవీడు జిల్లా పరిషత్ హైస్కూల్ హిందీ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బెల్లంకొండ రాధాకృష్ణమూర్తి ఇరువురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా డీఈవో కలెక్టర్ చేతుల మీదుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. వారి ఇరువురిని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం శాలువాతో ఘనంగా వారి స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థుల మధ్యలో సత్కరించడం జరిగింది. అనంతరం బియస్ నారాయణరెడ్డి మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా దాదాపు 200 మందికి పైగా నైపుణ్యత కలిగిన అన్ని శాఖల అధికారులను ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటంతో సత్కరించడం జరుగిందన్నారు. విద్యార్థులు గురువులు చెప్పిన మాటలు వారు బోధించే పాఠాలు క్రమశిక్షణతో విని భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా మార్గదర్శకులు కావాలని అలాగే ఉన్నత స్థాయి అధికారులుగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బివి సుధాకర్‌రావు, బి.చంద్రశేఖర్, తెలుగు పండితులు జి.సాయన్న, ఇంగ్లీష్ మాస్టారు రవీంద్రారెడ్డి, లెక్కలు మాస్టారు రవిచంద్రుడు, ఇంగ్లీష్ మాస్టారు రోషన్ ఖాన్, సోషల్ మాస్టారు శివప్రసాద్, లెక్కలు మాస్టారు వెంకటేశ్వర్ రెడ్డి, స్పెషల్ ఎడ్యుకేషన్ శ్రీనివాసులు, పోలిరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం




తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయనికి పెద్దపీట వేసి, ప్రకృతిసాగు చేస్తున్న సన్న, చిన్న కారు రైతులను ప్రోత్సహించేందుకు వనరులను సమకూర్చి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా ఆలోచన చేస్తుందని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాద రావు తెలిపారు. తూర్పుగంగవరం రైతు సేవాకేంద్రంలో ప్రకృతిసాగు చేసిన యస్.సి, ఎస్‌టి రైతులు, మహిళా రైతులకు కషాయలు అస్త్రాలు కలుపు కోవడానికి ద్రవ జీవా ప్రాతం నింపుకోవ దానికి డ్రమ్ములు, కల్లం పనులు చేసుకోవడానికి పట్టలను యస్‌సి కార్పోరేషన్ ద్వారా రాయితీపై అందజేశారు. ప్రకృతిసాగు ఇంఛార్జి పి.నరసింహులు మాట్లాడుతూ నాగంబోట్లపాలెం యూనిట్ పరిధిలో 370 మంది రైతులు 425 ఎకరాల్లో ప్రకృతిసాగును సంబంధించిన పనులను వారి పండ్ల తోటలు, కూర గాయలు, ధాన్యపు, చిరు ధాన్యం సాగు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ సర్పంచ్ వై.కాశిరెడ్డి ,గోపి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి (చందన), చాట్ల ఇమ్మానుయేలు, ఎ.ఎ.సుమ, ఐ.పల్లవి పాల్గొన్నారు.

## ఉచితంగా మట్టి వినాయకుడి బొమ్మల పంపిణీ

కొండేపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన కొండేపిలో శుక్రవారం ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడు బొమ్మలు ఉచితంగా పంపిణీ చేశారు. వీరు గత పది సంవత్సరాలుగా వినాయకచవితి పర్వదినం సందర్భంగా ఉచిత వినాయకుని బొమ్మలను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు పదివేల పులిహోర ప్యాకెట్లను పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: విజయవాడ నగరాన్ని అతలాకుతలం చేసి వరదలో మునిగితేలుతున్న ప్రజలను తమ వంతు సహకారంతో కనిగిరిఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు పదివేల పులిహోర ప్యాకెట్లను ప్యాకింగ్ చేయించి విజయ వాడకు శనివారం పంపించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కకార్యకర్త వరద బాధితులకు తమ వంతు సాయం చేసి ముంపు గ్రామాలలో ఉన్న ప్రజలకు కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు విరివిగా పాల్గొని తమ వంతు సాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మ బాబోయ్ కుక్కలు ఉన్నాయి జాగ్రత్త



రేపల్లే మేజర్‌న్యూస్: పట్నంలోనే వీధి కుక్కలతో పట్టణ ప్రజలు బయందోళనకు గురవుతున్నారు. ఏ వార్డ్‌లో రహదారిలో చూసినా కుక్కలు పదుల సంఖ్యలో తిరుగుతూ దారిన వచ్చే పోయే పాదచారులపై పడి కరుస్తున్నాయి. అంతేకాక బైకులు పై వచ్చేవారి వెంటపడుతూ భయం దోళనకు గురి చేస్తున్నాయి. రోడ్డుపై వెళ్తున్న బైక్ లకు కుక్కలు అడ్డం పడడంతో బైకులు అదుపుతప్పి బైక్ పై ఉన్న వ్యక్తులు కింద పడి గాయాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. విద్యార్థిని, విద్యార్థులు స్కూల్ కు వెళ్ధామంటే కుక్కల ఉన్నాయంటూ భయపడి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చిన్నపిల్లలు సైతం ఇంటి నుండి బయటకు రావాలంటే గజగజ పోతున్నారు. వృద్ధులు, మహిళలు, తన ఇంటి నుండి నిత్యవసర వస్తువుల కోసం మార్కెట్ కి వెళ్ధామంటే కుక్కలు వెంబడిస్తాయని భయంతున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి కుక్కల భారీ నుంచి పట్టణ ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు పట్టణంలో కుక్కలను అదుపు చేయకపోతే కుక్క కాటుతో ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందన్న సంగతి చదువుకున్న అధికారులు గుర్తించాలని నియోజకవర్గ ప్రధాన పట్టణం కావడంతో నలుమూలల నుంచి కృష్ణాజిల్లా నుంచి కూడా అధిక సంఖ్యలో పట్టణానికి ప్రజలు వస్తున్నారని రహదారులపై కుక్కలు వెంటపడడంతో ప్రమాదాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొననున్న ఇంటూరి దంపతులు

కందుకూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కందుకూరులో వేంచేసియున్న శ్రీ అంకమ్మ తల్లి పునర్ నిర్మాణం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆయన సతీమణి సౌజన్య ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారని కార్యాలయ ప్రతినిధి శుక్రవారం తెలిపారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెదముప్పల పాడు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు పోతిరెడ్డి మాలకొండ రెడ్డి ఈశ్వరమ్మ కుమారుడు స్వర్గీయ పోతిరెడ్డి సుధీర్ రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడ కెవిఆర్ మాట్లా డుతూ చిన్న వయసులో సుధీర్‌రెడ్డి మన మధ్యలో లేకపోవడం బాధాకరమని వారి జ్ఞాపకార్థం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు తమ వంతు సాయం చేయడం మాలకొండ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. తొలుత సుధీర్‌రెడ్డి కోసం విద్యార్థులు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి భార్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, సిఆర్పి చిన్న బాదుర్ల పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్‌కి అభినందనలు తెలిపిన ఆళ్ళమూడి ప్రభాకర్



కొల్లూరు మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన 2020 బ్యాచ్ ఐఏఎస్ అధికారి ప్రఖర్ జైన్ కొల్లూరు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసరు కార్యాలయంలో యాక్ట్ అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపకులు మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచితంగా మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకుడి విగ్రహాలు, పుస్తకాలు ఉచిత పంపిణీ కార్యక్రమం లక్ష్మీ కోటయ్య మెమోరియల్ సొసైటీ ద్వారా ప్రకాశం భవనం ముందర జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు డి.ప్రేమ్ కుమార్, సెక్రెటరీ సి.హెచ్.వి.రాఘవ, అధ్యక్షులు శ్రీనుబాబు, వైస్ ప్రెసిడెంట్ శరణ్య, సభ్యులు చందు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారి యాని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు శుక్రవారం ఉద యం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిం చారు. ఇటీవల వర్షాల కారణంగా పంటలు, ఉద్యాన పంటలకు సంబంధించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. రాంబాబు వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్‌ని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు శుక్ర వారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందిం చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సామాన్యులకు న్యాయం చేయాలని కోరారు. అన్నా రాంబాబు వెంట వైయస్సార్సీపీ నాయకులున్నారు.

## విజయవాడ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొన కొండలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నాగు లపాటి శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ నాయ కులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరా ళాలు సేకరించారు. మండల ప్రజలు వ్యాపారస్తులు వారి శక్తి కొలది విరాళాలు అందించారు. విరాళాలు అందించిన వారందరికీ టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.